# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




DOWNLOAD APP

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం



DOWNLOAD

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 229 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 09 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-


# జనసంద్రంగా.. బస్సుయాత్ర



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సమరంలో దూసుకెళ్తున్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్రను ప్రారంభించి ప్రజల్లోకి వెళ్లారు. సీఎం జగన్ చేపట్టిన ఈ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఇప్పటికే రాయలసీమ జిల్లాల్లో ఈ బస్సుయాత్ర విజయవంతంగా సాగింది. ఇప్పటికే దక్షిణ కోస్తా ప్రాంతాలైన నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఈ బస్సు యాత్ర పూర్తైంది. సోమవారం 11వ రోజు పల్నాడు జిల్లాలో సీఎం జగన్ చేపట్టిన మేమంత సిద్ధం బస్సు యాత్ర కొనసాగింది.

**పల్నాడులోకి జగన్ బస్సు యాత్ర**

**వినుకొండ నియోజకవర్గం వెంకటాచలంపల్లి వద్ద ప్రజలతో ముఖాముఖి**

**జగన్ రాకతో జన సునామీని తలపించిన వినుకొండ పట్టణం**

**చంద్రబాబు మోసాలకు తెగిస్తాడని విమర్శ**

**వినుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :**
సోమవారం ఉదయం 9 గంటలకు వెంకటాచలంపల్లి వద్ద నుంచి బస్సుయాత్ర ప్రారంభమైంది. అక్కడ ఉదయం 9.30 గంటలకు సామాజిక పింఛన్ లబ్ధిదారులతో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొన్నారు. వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు. పెన్షన్ లబ్ధిదారులతో సీఎం జగన్ మాట్లాడుతూ.. "మీ బిడ్డకు అబద్దాలు చెప్పడం రాదు. మోసాలు చేయడం రాదు. జనాభా ప్రకారం అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం మనదే. చంద్రబాబు మోసం చేసేందుకు ఎంతైనా ఇస్తానంటాడు. 2014లో చంద్రబాబు హామీలిచ్చి మోసం


వివరాలు 2లో..








పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధువులకు శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు ఉగాది సందర్భంగా మంగళవారం విశ్వంవాయిస్ పత్రిక కార్యాలయానికి సెలవు. పునర్దర్శనం గురువారం.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్




# టిడిపి ఆఫీస్‌కు నిప్పు..

## క్రోసూరులో 144 సెక్షన్



**పల్నాడు, విశ్వం వాయిస్ న్యూస్ :**
పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు టీడీపీ ఆఫీసుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో అక్కడ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. వైసీపీ నేతలే తమ కార్యాలయానికి నిప్పు పెట్టారంటూ టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వాటికి బయపడేది లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో... క్రోసూరులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలూ జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు.. 144 సెక్షన్ విధించారు.వాస్తవానికి పదిరోజుల కిందట పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి


వివరాలు 2లో..


# ఐఏఎస్‌లకు పోస్టింగ్స్ ఇచ్చిన ప్రభుత్వం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో.. పలువురు ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై ఎన్నికల కమిషన్ బదిలీ వేటు వేసింది. గత వారం రోజుల క్రితం ఆరుగురు ఐపీఎస్ అధికారులు, ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ఉత్తర్వులను ఈసీ జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా, ఏపీలో ట్రాన్స్‌ఫర్లు అయినా ఐఏఎస్ అధికారులకు పోస్టింగులను కేటాయిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన సలహాదారు జవహార్ రెడ్డి జీవో జారీ చేశారు. కాగా,


వివరాలు 2లో..


# జనసేనకు 5 కోట్ల విరాళం ఇచ్చిన చిరంజీవి

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
మెగాస్టార్ చిరంజీవి జనసేన పార్టీకి భారీ విరాళం ప్రకటించారు. రూ.5 కోట్ల చెక్ ను సోమవారం జనసేనాని పవన్ కల్యాణ్ కు అందజేశారు. చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా షుటింగ్ హైదరాబాద్ శివారు ప్రాంతం ముచ్చింతల్‌లో


వివరాలు 2లో..




# క్రోధి నామ సంవత్సరానికి అర్థం చెప్పిన చంద్రబాబు

**రేపు తెలుగువారి సంవత్సరాది... ఉగాది**

**శ్రీ క్రోధి నామ సంవత్సర ఆగమనం**

**చెడు అంతా దహనమై చల్లని పాలన ప్రారంభం కావాలన్న చంద్రబాబు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
టీడీపీ అధినేత చంద్రబాబు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రేపు (ఏప్రిల్ 9) ఉగాది పర్వదినం నేపథ్యంలో, చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారందరికీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు


వివరాలు 2లో..




## తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు..

# కవితకు తీవ్ర నిరాశ..


**బెయిల్ నిరాకరించిన కోర్టు**

**మార్చి 26వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉన్న కవిత**

**కుమారుడికి పరీక్షల నేపథ్యంలో బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరిన కవిత**

**కవిత బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు**

**శివ శంకర్. చలువాది**



**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తీవ్ర నిరాశ ఎదురయింది. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఆమె బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. తన చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్న నేపథ్యంలో... తనకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కవిత కోరారు. అయితే, కవిత బెయిల్ పై


వివరాలు 2లో..


# పవన్ కల్యాణ్ కు మరోసారి అస్వస్థత.. ప్రచారానికి బ్రేక్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో మరోసారి ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాలు రద్దయ్యాయి. కొద్దిరోజుల క్రితం పిఠాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పవన్ కల్యాణ్ కు జ్వరం రావడంతో.. హైదరాబాద్ లో చికిత్స తీసుకుని రెస్ట్ తీసుకున్నారు. ఏప్రిల్ 5 నుంచి తిరిగి అనకాపల్లి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఏప్రిల్ 6, ఆదివారం గాజువాకలో నిర్వహించిన వారాహి విజయభేరి ప్రచార యాత్రలో పవన్ పాల్గొన్నారు. జనసేన అభ్యర్థి కొణతాల, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రసంగం సమయంలోనే పవన్ స్వల్పంగా ఇబ్బందికి గురయ్యారు. సభ ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ నీరసపడినట్లు పార్టీ




వివరాలు 2లో..


## కృష్ణా జలాల వివాదంలో వివరణ దాఖలుకు సమయం కోరిన ఏపీ... తోసిపుచ్చిన ట్రైబ్యునల్


వివరాలు 2లో..






# కేంద్రంతో గొడవ పడొద్దు

**రాష్ట్రాలకు సూచించిన సుప్రీం కోర్ట్**

**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలు తమ వద్దకు ఇటీవలి కాలంలో తరచు వస్తున్న ఉదంతాలపై సుప్రీంకోర్టు సోమవారం ఆందోళన వ్యక్తం చేసింది. ఒకరిపై ఒకరు ఘర్షణ పడడం కన్నా పరస్పర సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు పిలుపునిచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ ఉండరాదని కరవు సహాయ నిధుల విడుదల కోరుతూ కర్నాటక ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ విచారణ సంర్భంగా సుప్రీంకోర్టు సూచించింది.అనేక జిల్లాలలో కరవు నెలకొన్న దృష్ట్యా కర్నాటక ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేయలేదని పిటిషన్ పేర్కొంది. కేంద్రం నిధులను విడుదల చేయకపోవడం తమ రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని పిటిషన్‌లో కర్నాటక తెలిపింది. కరవు పరిస్థితిపై ఆరు నెలల క్రితం (గత ఏడాది అక్టోబర్) అంతర్ మంత్రివర్గ బృందం సమర్పించిన


వివరాలు 2లో..

# ఎడిటర్ వాయిస్

## ఆగని మారణహోమం

పాలస్తీనాకు చెందిన తీవ్రవాద సంస్థ హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించి సరిగ్గా ఆరు నెలలు గడిచాయి. అప్పట్లో ఈ యుద్ధానికి ఇజ్రాయెల్ తనకు తానుగా విధించుకున్న షరతులు రెండే రెండు. హమాస్‌ను సమూలంగా నిర్మూలించడం, మిలిటెంట్ల చెరలో ఉన్న బందీలను విడిపించడం. ఈ ఆరు నెలల కాలంలో హమాస్ తీవ్రవాదుల మాట అటుంచి, వేలాది అమాయక పౌరులు కన్నుమూశారు. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం ఈ మారణహోమంలో అసువులు బాసినవారి సంఖ్య అక్షరాలా 33 వేలు! ఎటు చూసినా మొండిగోడలు, ధ్వంసమైన రహదారులతో గాజా నగరం శ్మశానాన్ని తలపిస్తోంది. సుమారు పది లక్షల మంది పాలస్తీనా వాసులు క్షుద్బాధతో అలమటిస్తున్నారు. చిన్నారులు పట్టెడన్నం దొరక్క ఆకలితో కన్నుమూస్తున్నారు. యుద్ధోన్మాదంతో మిడిసిపడుతూ, కన్నూమిన్నూ గానకుండా ప్రవర్తిస్తున్న ఇజ్రాయెల్‌కు ఇవేమీ కనబడటం లేదు. ప్రధాని నెతన్యాహు వైఖరి చూస్తే హమాస్ తీవ్రవాదులే కాదు, గాజావాసులు కూడా ఎవరూ మిగలడానికి వీల్లేదని కంకణం కట్టుకున్నట్లుగా ఉంది.

పజాస్వామ్యం ముసుగులో నియంతల ఏలుబడిలో ఉన్న ఓ దేశం ఇంతకంటే భిన్నంగా ప్రవర్తిస్తుందని, అమాయక పౌరుల పట్ల కరుణ చూపిస్తుందని ఎలా అనుకోవడం? గాజాను తుడిచిపెట్టిన ఇజ్రాయెల్ తన తదుపరి లక్ష్యంగా రఫా నగరంపై దృష్టి సారించింది. గాజాను యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో లక్షలాదిమంది దక్షిణాన ఉన్న రఫాకు వలసపోయారు. ఇజ్రాయెల్ వైఖరి చూస్తుంటే అక్కడ కూడా వారిని బతికి బట్టకట్టనిచ్చేటట్లు లేదు. ఇజ్రాయెల్ యుద్ధోన్మాద వైఖరికి గాజాలో వరల్డ్ సెంట్రల్ కిచెన్ సిబ్బందిని బలిగొన్న సంఘటనను తాజా ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మానవతా సాయం అందకుండా స్వచ్ఛంద సంస్థలకు చెందిన వాహనాలను గాజా సరిహద్దులకు ఆవలే ఇజ్రాయెల్ నిలిపివేస్తోందంటూ ఐక్యరాజ్యసమితి సిబ్బందే స్వయంగా ఆరోపిస్తున్న వేళ.. ఏకంగా మానవతా సాయం అందజేస్తున్న ఏడుగురు సిబ్బందిపై డ్రోన్ దాడి జరిపి పొట్టన పెట్టుకోవడం ప్రపంచ దేశాలను విస్తుపోయేలా చేసింది. ఇదొక ఘోరమైన తప్పిదమంటూ ఇజ్రాయెల్ ప్రధాని మొసలి కన్నీరు కార్చినా, ఈ దాడి ఉద్దేశపూర్వకంగా జరిగినదేనని వరల్డ్ సెంట్రల్ కిచెన్ వ్యవస్థాపకుడు జోస్ ఆండ్రెస్ కుండబద్దలు కొట్టారు. అటు రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్‌ను ఎగదోస్తున్న అగ్రరాజ్యం అమెరికా ఇటు ఇజ్రాయెల్‌కు మొదటి నుంచీ వంత పాడుతూనే ఉంది.

వరల్డ్ సెంట్రల్ కిచెన్ సిబ్బందిపై జరిగిన దాడిపై అమెరికా అధినేత కంటితుడుపుగా 'తీవ్ర ఆగ్రహం' వ్యక్తం చేసినా, అదే రోజు తన మిత్ర దేశానికి వేలాది బాంబులను, యుద్ధ విమానాలను అందించి, ఆర్థిక స్వప్రయోజనాలే తమకు ముఖ్యమన్న సంగతిని చెప్పకనే చెప్పారు. గాజాపై జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయెల్ వినియోగిస్తున్న ఆయుధాల్లో 70 శాతం అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నవే. అలాంటప్పుడు యుద్ధ విరమణకు అమెరికా చిత్తశుద్ధితో కృషి చేస్తుందనుకోవడం అవివేకం. రంజాన్ మాసం నడుస్తున్నందున గాజాలో కాల్పుల విరమణ పాటించాలంటూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి చేసిన తీర్మానానికి మద్దతు ఇవ్వడంలోనూ అమెరికాది కప్పదాటు వైఖరే. ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా మిత్ర దేశాన్ని నొప్పించకుండా చూసుకోవడం..

ఇజ్రాయెల్ పట్ల ఆ దేశానికి గల అవ్యాజానురాగాలు ఏపాటివో చెప్పకనే చెబుతోంది. యుద్ధ విరమణ దిశగా సాగుతున్న చర్చలు కొలిక్కి రాకపోవడానికి బందీల విడుదలలో ఏర్పడిన ప్రతిష్టంభన ప్రధాన కారణం. తన వద్ద ఇప్పటికీ బందీలుగా ఉన్న 130 మంది ఇజ్రాయెల్ వాసులను విడచిపెట్టేందుకు హమాస్ పలు షరతులు విధించింది. శాశ్వత కాల్పుల విరమణ, గాజా స్ట్రిప్ నుంచి శత్రుసేనలు పూర్తిగా వైదొలగడం, ఇళ్లూవాకిళ్లూ కోల్పోయి తలోదిక్కుకూ పోయిన నిరాశ్రయులు తిరిగి స్వస్థలాలకు చేరుకోవడం వంటివి వాటిలో కొన్ని.

అయితే తాత్కాలికంగా మాత్రమే యుద్ధ విరమణ ఉంటుందంటున్న ఇజ్రాయెల్, గాజాలో హమాస్‌ను తుడిచిపెట్టేంత వరకూ విశ్రమించబోమని తెగేసి చెబుతోంది. దీంతో మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఈజిప్ట్, ఖతార్ దేశాధినేతలు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనలేకపోతున్నారు. హమాస్‌ను తప్పుపడుతున్న వివిధ దేశాల పెద్దలు.. ఇజ్రాయెల్ బందీలుగా చేసుకున్న వేలాది పాలస్తీనియన్ల గురించి, పాలస్తీనా మహిళలపై ఇజ్రాయెల్ సైనికులు సాగిస్తున్న అత్యాచారాల గురించి పెదవి విప్పడం లేదు. పైపెచ్చు శవాలపై పేలాలు ఏరుకుంటున్న చందంగా ఇంతటి మారణహోమంలోనూ తన ఆర్థిక ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న అమెరికా ధోరణే ఆరు నెలలుగా ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం కొనసాగడానికి కారణమని చెప్పక తప్పదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఎన్నికల ఫిర్యాదులు, సమాచారం కోసం ఏడు యాప్స్

### ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుంది

### జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చేసిందని. ఎన్నికల్లో సామాన్య పౌరులను సైతం భాగస్వాములను చేస్తూ ఎన్ని కల కమిషన్ పలురకాల యాప్లను అందుబాటులోకి తెచ్చిందన్నారు. సీ విజల్, సువిధ, కెవైసీ, అబ్జర్వర్, సాక్ష్యం, ఓటరు హెల్ప్ లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ యాప్లను అందుబాటులోకి తీసుకువచ్చింద న్నారు.ఎన్నికలకు సంబంధించిన సమాచారం, కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదుకు, ఎన్నికల నియమావళి, ఓటర్లుకు అవసరమైన సాయం, ఎన్నికల ఖర్చు, పోలింగ్ బూతుల వివరాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి సమాచారం తెలుసుకోడా నికి ఇవి ఉపయోగ పడతాయన్నారు.

**సీ - విజిల్**

ఈ యాప్లో ఎన్నికల ఉల్లంఘనలపై సాక్ష్యాలతో సహా పొందుపర్చ వచ్చు నన్నారు. ఫొటో లేదా వీడియో లేదా ఆడియో రూపంలో రికార్డ్ చేసి యాప్లో అప్ లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన 5 నిమిషాల్లో ఎన్ని కల అధికారులు రంగంలోకి దిగుతా రన్నారు. దీనిపై విచారణ చేపట్టి 100 నిమిషాల్లో సదరు ఫిర్యాదుపై ఖచ్చితమైన చర్యలు తీసుకుంటార న్నారు. పార్టీలకు అతీతంగా ఎవరు ఉల్లంఘనలకు పాల్పడిన ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి దీన్ని డౌన్లోడ్ చేసుకో వాలన్నారు. మీ ఫోను నంబరు ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నారు.. డబ్బు పంపకాలు, ఉచితాలు, బహుమతుల అందజేత, రెచ్చగొట్టే ప్రకటనలు, మద్యం, మత్తు పదా ర్థాల పంపిణీ, ఓటర్లను ప్రభా వితం చేయడం, ఎన్నికల రోజు ఓటర్లను వాహనాల్లో తరలించడం ఇలా ఉల్లంఘనలను ఫొటో లేదా వీడియో లేదా ఆడియో క్లిప్ అప్ లోడ్ చేయాలని యాప్ తెరవగానే ఫొటో, వీడియో, ఆడియో అనే మూడు ఆప్షన్లు ఉంటాయని. సదరు ఉల్లంఘనను క్లుప్తంగా వివరించాల న్నారు.. యాప్ వివ రాలు పొందుపర్చగానే జిల్లా ఎన్నికల అధికారి 5, 7 నిమిషాల్లో దానిని ఫీల్డ్ యూనిట్కు పంపిస్తారన్నారు.. వారు 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని. విచారించి 30 నిమిషాల్లో వివరాలు సేకరిస్తార న్నారు. అనంతరం ఎన్నికల అధికారికి నివేదిస్తారని. మీరు చేసిన ఫిర్యాదు స్టేటస్ కూడా తెలుసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.

**సువిధ యాప్**

ఇది ఎన్నికల సమయంలో అభ్యర్థులకు నామినేషన్ఆనుమతి ప్రక్రియలో సహాయం చేయడానికి అభి వృద్ధి చేసిన అప్లికేషన్, సువిధ క్యాండిడేట్ యాప్ను ఉపయోగిం చడానికి, అభ్యర్థులు ఖాతాను రిజిస్టర్ చేసుకుని వారి ఆధారాలతో లాగిన్ చేయాలని తర్వాత, అభ్యర్థు లు తమ నామినేషన్ల అనుమతిని చూడవచ్చునన్నారు. సువిధ క్యాం డిడేట్ యాప్ అభ్యర్థులకు అనేక ఇతర ఫీచర్లు అందిస్తుందన్నారు.. ప్రచారానికి అవసరమైన అనుమ తుల గురించి తెలుసుకోవచ్చునని అనుమతి అప్లికేషన్ ట్రాక్ చేయొచ్చునన్నారు.

**ఓటరు హెల్ప్ లైన్ యాప్**

ఓటరు హెల్ప్ లైన్ యాప్లో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో జనాభా వివరాలు, ఎన్నికల ప్రవర్తన నియమా వళికి సంబంధించి ఫిర్యా దుల స్వీకర ణకు ఉపయోగప డుతుందన్నారు.

**సాక్ష్యం:**

విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో అవసరమైన వసతులైన వీల్ చైర్లు తదితర వసతులను కోరుతూ ఈ యొక్క యాప్ లో పొందుపరిచి అధికారి యంత్రాంగం సహకారంతో ఆ యొక్క వసతుల కల్పన ద్వారా ఓటు హక్కు ను వినియోగించు కొనవచ్చున న్నారు.

**నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్**

నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్క రించడానికి ఈసీకి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని. ఓటరు వారి మొబైల్ నెంబర్ ఉపయోగించి పోర్టల్లో వారి ప్రొఫైల్ను నమోదు చేసుకోవ చ్చునన్నారు..ఇందులో ఓటరు తమ ఫిర్యాదును నమోదు చేయొచ్చునని. ఓటరు ఫిర్యాదు చేసిన తర్వాత, అది విచారణ కోసం ఎన్నికల అధికారికి వెళ్తుందన్నారు. ఎన్నికల అధికారి నిర్ణీత వ్యవధిలోగా స్పందించాల్సి ఉంటుం దన్నారు. పోలింగ్ బూత్ స్థానాలు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల ఖర్చు. ఎన్నికల అక్రమాలు వాటికి సంబంధించి ఫిర్యా దులను సకాలంలో ఈ యాప్ పరిష్క రిస్తుందని పౌరులు తమ ఫిర్యాదులు పరిష్కార సరళి ఏ స్థాయిలో ఉన్నదో ట్రాక్ చేయొవచ్చు నన్నారు.

# కృష్ణా జలాల వివాదంలో వివరణ దాఖలుకు సమయం కోరిన ఏపీ... తోసిపుచ్చిన ట్రైబ్యునల్

**తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా కృష్ణా జలాల వివాదం**

**వివరణ ఇచ్చేందుకు జూన్ వరకు గడువు కోరిన ఏపీ**

**ఈ నెల 29 లోగా వివరణ ఇవ్వాలన్న ట్రైబ్యునల్**

**˘దుపరి విచారణ మే 15కి వాయిదా**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల విషయంలో నెలకొన్న వివాదంలో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. కృష్ణా జలాల వివాదంలో వివరణ దాఖలుకు గడువు కావాలని ఏపీ ప్రభుత్వం కోరగా, కృష్ణా ట్రైబ్యునల్ నిరాకరించింది. జూన్ వరకు సమయం ఇవ్వాలని ఏపీ చేసిన విజ్ఞప్తిని ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. కృష్ణా నదీ జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య చాలాకాలంగా వివాదం ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కృష్ణా జలాల వివాదంలో పూర్తి వివరణకు మరికొంత సమయం పడుతుందన్న ఏపీ ప్రభుత్వం ఆ మేరకు గడువు కోరుతూ దరఖాస్తు చేసింది. రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడంతో జూన్ వరకు గడువు కోరింది. ఏపీ దరఖాస్తుపై కృష్ణా ట్రైబ్యునల్ విచారణ జరిపింది. కాగా, ఏపీ గడువు కోరడంపై తెలంగాణ సర్కారు అభ్యంతరం వ్యక్తం చేసింది. పెండింగ్ వ్యవహారాలకు ఎన్నికల కోడ్ అడ్డంకి కాదని స్పష్టం చేసింది. కాలయాపన కోసమే ఏపీ గడువు కోరుతోందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపించింది. వాదనలు విన్న కృష్ణా ట్రైబ్యునల్ జూన్ వరకు గడువు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నెల 29 లోగా వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్టేట్ మెంట్ ఇచ్చాక రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేసుకోవచ్చని రెండు రాష్ట్రాలకు స్పష్టం చేసింది. అనంతరం, తదుపరి విచారణను మే 15కి వాయిదా వేసింది.

## అభ్యర్థులను ప్రకటించిన సీపీఐ(ఎం)

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేసేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించింది. అయితే, లోక్ సభ అభ్యర్థిగా కేవలం ఒకరినే ప్రకటించగా.. 10 అసెంబ్లీ స్థానాలకు క్యాండిడెట్ల పేర్లను వెల్లడించింది. అలాగే, కాంగ్రెస్‌తో పలు దఫాలుగా జరిగిన చర్చల తరువాత అరకు పార్లమెంటు, 5 అసెంబ్లీ (రంపచోడవరం, కురుపాం, గన్నవరం, మంగళగిరి, నెల్లూరు సిటీ) స్థానాలపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, మిగతా 5 స్థానాలపై చర్చలు కొనసాగించి నామినేషన్‌లోగా ఒక అవగాహనకు రావాలని ఇరు పార్టీలు అభిప్రాయ పడుతున్నాయి.

**పార్లమెంట్ అభ్యర్థులు:**

1. అరకు (ఎస్టీ) %--% పాచిపెంట అప్పలనర్సయ్య

**అసెంబ్లీ అభ్యర్థులు వీరే:**



1. రంపచోడవరం (ఎస్టీ)- లోతా రామారావు
2. అరకు (ఎస్టీ)- దీసరి గంగరాజు
3. కురుపాం (ఎస్టీ)- మండంగి రమణ
4. గాజువాక- మరడాన జగ్గునాయుడు
5. విజయవాడ సెంట్రల్- చిగురుపాటి బాబురావు
6. గన్నవరం- కళ్ళం వెంకటేశ్వరరావు
7. మంగళగిరి- జొన్నా శివశంకర్
8. నెల్లూరు సిటీ- మూలం రమేష్
9. కర్నూలు %--% డి.గౌస్‌దేశాయి
10. సంతనూతలపాడు (ఎస్సీ)- ఉబ్బా ఆదిలక్ష్మి

## జనసంద్రంగా.. బస్సుయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

చేశారు.చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తలపెట్టినట్లే. చంద్రబాబు చేసి పనితో అవ్వాతాతలు ఇబ్బంది పడ్డారని సీఎం జగన్ తెలిపారు..ముఖాముఖి కార్యక్రమం అనంతరం బొదనంపాడు, కురిచేడు, చింతల చెరువు మీదుగా వినుకొండ అడ్డరోడ్డుకు చేరుకున్నారు. కురిచేడుగ్రామంలో సీఎం సీఎం అంటూ స్థానిక ప్రజలు,వైసీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇక ఈ యాత్రకు ఎండను సైతం లెక్క చేయకుండా సీఎం జగన్ బస్సు యాత్రకు భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. ఇక సీఎం జగన్ కి అడుగడుగునా జననీరాజనాలు పలికారు. దారి పొడవునా గజమాలలతో స్థానిక ప్రజలు, వైసీపీ నేతలు సీఎం జగన్ కి అపూర్వ స్వాగతం పలికారు. ఇక వినుకొండ పట్టణంలోకి సీఎం జగన్ ఎంట్రీతో ఆ ప్రాంతమంతా జనసునామి తలపించింది. వినుకొండలో రోడ్డు షో అనంతరం కనమర్లపూడి, శావల్యాపురం మీదుగా గంటావారిపాలెంకి చేరుకుని..అక్కడ రాత్రికి బస చేయనున్నారు. ఇక పల్నాడు జిల్లాలో సాగిన సీఎం జగన్ బస్సుయాత్రలో సంక్షేమ పథకాలు, వివిధ రకాలుగా సాయం పొందిన వారు సీఎం జగన్ ను కలిసి..తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పలు గ్రామాల్లోని ప్రజలు సీఎం జగన్ కు పూలు చల్లుతూ, గజమాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఇలా 11వ రోజు సీఎం జగన్ బస్సుయాత్ర పల్నాడు జిల్లాలో విజయవంతంగా సాగింది.

## టిడిపి ఆఫీస్‌కు నిప్పు..

(మొదటిపేజీ తరువాయి)

భాష్యం ప్రవీణ్.. మన్నెం భూషయ్య కాంప్లెక్స్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఆ కార్యాలయం ముందర.. సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా తాటాకులతో చలువ పందిరి ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆ పందిరికి నిప్పంటించడంతో క్షణాల్లో దగ్ధమైందని తెలుస్తుంది! ఆ సమయంలో పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కల ఇళ్ల వారు ఆందోళనకు గురయ్యారని తెలుస్తుంది. దీంతో... విషయం తెలుసుకున్న తెలుగుదేశం, జనసేన నాయకులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారని చెబుతున్నారు. ఇదే సమయంలో రంగంలోకి దిగిన పోలీసులు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఐఏఎస్‌లకు పోస్టింగ్స్ ఇచ్చిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల ఈసీ వేటుతో బదిలీ అయిన ఐఏఎస్ లకు పోస్టింగులు ఇచ్చింది. వీరికి ఎన్నికలతో సంబంధం లేని శాఖలను ఏపీ ప్రభుత్వం కేటాయించింది. ఆరోగ్య శ్రీ ట్రస్టు సీఈఓగా లక్ష్మీషా.. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా రాజాబాబు.. టీటీడీ జేఈవోగా గౌతమి.. మిడ్ డే మిల్స్ డైరెక్టరుగా అంబేద్కర్.. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీగా వెంకట్రామి రెడ్డి.. సీసీఎల్ఏ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ.. ఈ మేరకు సీఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## జనసేనకు 5 కోట్ల విరాళం ఇచ్చిన చిరంజీవి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుండగా... పవన్ కల్యాణ్, నాగబాబు షూటింగ్ లొకేషన్ కు వెళ్లారు. తన తమ్ముళ్లకు చిరంజీవి ప్రేమపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగానే జనసేన పార్టీకి ఆశీస్సులు అందిస్తూ, రూ.5 కోట్ల విరాళం తాలూకు చెక్ ను పవన్ కు అందజేశారు. ఈ సందర్భంగా భావోద్వేగాలకు గురైన పవన్ తన పెద్దన్నయ్య చిరంజీవికి పాదాభివందనం చేశారు. షూటింగ్ స్పాట్ లోనే కొణిదెల బ్రదర్స్ ముగ్గురూ కాసేపు మాట్లాడుకున్నారు. ఆదివారం అనకాపల్లిలో పవన్ కల్యాణ్ వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సభలో పవన్ అమ్మవారి ఆశీస్సులు కోరుతూ చేసిన కొన్ని వ్యాఖ్యలతో చిరంజీవి కదిలిపోయారు. తన తమ్ముడికి ఆర్థికంగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ మరుసటి రోజే భారీ విరాళం అందించారు. కాగా, చిరంజీవి తనయుడు రామ్ చరణ్ కూడా జనసేన పార్టీకి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది.

## క్రోధి నామ సంవత్సరానికి అర్థం చెప్పిన చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ ఎన్నికల సమయంలో మనందరం క్రోధి నామ తెలుగు సంవత్సరంలో అడుగుపెడుతున్నామని తెలిపారు. "క్రోధి అంటే కోపంతో ఉన్నవారు అని అర్థం. అయితే నేడు మీ ఆగ్రహం ధర్మాగ్రహం కావాలి. ఆ ఆగ్రహంలో చెడు అంతా దహనమై, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే చల్లని పాలన మొదలవ్వాలని కోరుకుందాం. ఈ ఉగాది మీ ఇంటిల్లిపాదికీ శుభాలను కలిగించాలని, మీ కుటుంబ సభ్యులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలని కోరుకుంటూ... ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## కవితకు తీవ్ర నిరాశ..

(మొదటిపేజీ తరువాయి)

బయటకు వెళ్తే సాక్షులను ప్రభావితం చేస్తారని కోర్టులో ఈడీ వాదనలు వినిపించింది. ఇప్పటికే కొందరిని కవిత బెదిరించిందని కోర్టుకు తెలిపింది. ఈడీ వాదనలతో ఏకీభవించిన కోర్టు... కవిత బెయిల్ పిటిషన్ ను తిరస్కరించింది. లిక్కర్ కేసులో కవితను మార్చి 15వ తేదీన ఈడీ అరెస్ట్ చేసింది. తొలుత ఈడీ కస్టడీలో ఉన్న కవితకు కోర్టు జ్యూడీషియల్ రిమాండ్ విధించింది. ఈ క్రమంలో, మార్చి 26వ తేదీ నుంచి ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. రేపటితో ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ముగియబోతోంది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ను కోర్టు పొడిగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి

## పవన్ కల్యాణ్ కు మరోసారి అస్వస్థత.. ప్రచారానికి బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

శ్రేణులు చెబుతున్నారు. దీంతో ఆయన హైదరాబాద్ కు తిరుగుపయనమయ్యారు. వైద్యుల సూచన మేరకు మరికొద్దిరోజుల పాటు పవన్ కల్యాణ్ రెస్ట్ తీసుకోనున్నారు. కాగా.. మే 13న ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఏపీలో ఎన్నికల యుద్ధం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక, అలకలు, బుజ్జగింపులు పూర్తయి ఎన్నికల ప్రచారం పర్వం మొదలైంది. ఒకవైపు జగన్ బస్సుయాత్ర నిర్వహిస్తూ ప్రచారం చేస్తుండగా.. చంద్రబాబు ప్రజాగళం, పవన్ కల్యాణ్ వారాహి విజయభేరి యాత్రలు నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారు. అధికార వైసీపీని గద్దె దించడమే లక్ష్యంగా టిడిపి %--% జనసేన %--% బీజేపీ కూటమి పోటీలోకి దిగాయి. ఇలాంటి సమయంలో పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురవ్వడం పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది.

## కేంద్రంతో గొడవ పడొద్దు

(మొదటిపేజీ తరువాయి)

నివేదికపై కేంద్రం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కూడా కర్నాటక ప్రభుత్వం తెలిపింది. ఎన్‌డిఆర్ఎఫ్ నిధులను ఆపడం వల్ల పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చిందని తెలిపింది. నివేదికను సమర్పించిన తర్వాత నెలరోజుల్లో దానిపై చర్యలు తీసుకోవలసి ఉంటుందని కర్నాటక ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. కాగా..లోక్‌సభ ఎన్నికలు మరో 11 రోజుల్లో జరగనున్న తరుణంలో ఈ పిటిషన్ దాఖలు చేయడాన్ని కేంద్రం తప్పుపట్టింది. సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని సంప్రదించి ఉండవలసిందని కేంద్రం వాదించింది. వాద ప్రతివాదనలు విన్న జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం దీనిపై ఆదేశాలు తీసుకోవడానికి కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు రెండు వారాల వ్యవధిని ఇచ్చింది.

# 30వేల ఓట్ల మెజార్టీతో నానాజీ గెలుపు ఖాయం

ఎన్డీఏ కూటమికి అన్ని వర్గాల ప్రజల ఆదరణ

వైఎస్ఆర్సిపి అసంతృప్తి ఓట్లు మెజార్టీ దిశగా అడుగులు

జనసేన పార్టీ చేస్తున్న సేవలు,టిడిపి క్యాడర్ తో నానాజీ గెలుపుకి మరింత బలం...









**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్ (ప్రత్యేక కదనం) :** కాకినాడ రూరల్లో ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పోటీ చేస్తున్నారు కూటమి బలం మరియు టిడిపి అండదండలు పుష్కలంగా ఉండడంతో నియోజకవర్గంలో ఆయన గెలుపే లక్ష్యంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆయన గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వెళ్లిన ప్రతిచోట నానాజీకి ప్రతి ఒక్కరు బ్రహ్మరథం పడుతున్నారు. 2019 ఎన్నికల తర్వాత వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక ఈ ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్రం మొత్తంగా అభివృద్ధి పనులను గాలికి వదిలేసి. వివిధ రకాల పథకాలు పేద ప్రజలకు అందిస్తూ వారికి దగ్గరయ్యే ప్రయత్నాలు చేశాడు సీఎం జగన్మోహన్ రెడ్డి. దీంతో రాష్ట్రం అప్పులు మరింత పెరగడంతో ఈ భారం ప్రజలపై పడింది. పన్నులు, విద్యుత్ చార్జీలు, నిత్యవసర వస్తువుల వంటి పెరిగిన ధరలతో ప్రజలు అనేక రకాలు ఇబ్బందులు పడుతున్నారు. చాలీచాలని జీతాలు, కష్టపడి కూలి పనులు చేసుకుంటూ వచ్చిన సొమ్ములుతో ఇల్లు గడవక రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురవ్వడం,యువతకుఈ అయిదు సంవత్సరాలనుండి ఉద్యోగాలు లేకపోవడం వంటి అనేక అంశాలతో ప్రజలలో వైసిపి పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. రాష్ట్రం మొత్తంగా కొన్ని నియోజకవర్గాలలో పోటీ చేసే వారు ఎవరైనా గానీ వైసిపి పార్టీకి ఉన్న వ్యతిరేకత వలన చాలామంది ఓడిపోయే పరిస్థితి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. కాకినాడ రూరల్ ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆ నియోజకవర్గ వాసులు భావిస్తున్నారు. 2019 ఎన్నికలలో జనసేన పార్టీ తరఫున నానాజీ పోటీ చేసి 40,001 వేల ఓట్లు, టిడిపి అభ్యర్థి పిల్లి అనంతలక్ష్మి కి 65,279 వేల ఓట్లు, వైఎస్ఆర్సిపి అభ్యర్థి కురసాల కన్నబాబు 74,068 వేల ఓట్లు వచ్చాయి 8,789 ఓట్లు మెజార్టీతో కన్నబాబు ఎమ్మెల్యేగా గెలిచారు. ఓటమిని చవి చూసిన నానాజీ అంతటితో ఆగలేదు జనసేన పార్టీలో ఉంటూ. పార్టీ జెండాతో రూరల్ నియోజకవర్గంలో ఈ ఐదేళ్లు కార్యకర్తలతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల మనసులో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు నానాజీ. అంతలో టిడిపి బిజెపి జనసేన ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్డీఏ కూటమిలో భాగంగా రూరల్ టిక్కెట్ జనసేన పార్టీ తరఫున పంతం నానాజీకి దక్కింది. దీంతో టిడిపిలో టిక్కెట్ ఆశిస్తున్న కొంతమంది టిడిపి సీనియర్ నాయకులలో అసంతృప్తి నెలకొంది. తెలుగుదేశం పార్టీ పెద్దలు పొత్తు ధర్మం పాటించాలని జనసేన పార్టీ అభ్యర్థి నానాజీని గెలిపించాలని చంద్రబాబు నాయుడు ఆ పార్టీ క్యాడర్ కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పొత్తు ధర్మంలో భాగంగా రూరల్ టిడిపి సీనియర్ నాయకులు నానాజీని గెలిపించే విధంగా రూరల్ నియోజవర్గం అంతట ఆయనతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కలిసి గ్రామాలలో పర్యటిస్తుంటే గ్రామ ప్రజల నుండి అశేష స్పందన లభిస్తూ భారీ సంఖ్యలో వైసిపి ప్రభుత్వం నుండి చాలా కుటుంబాలు కూటమి పార్టీలో(జనసేన, టీడీపీ, బిజెపి) జాయిన్ అవ్వడం. అలాగే పర్యటిస్తున్న ప్రతిచోట మేము ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటామంటూ ప్రతి ఒక్కరూ, స్వచ్ఛందంగా తెలపడం నానాజీ గెలుపుకు భారీ సంఖ్యలో జనాల స్పందన రావడంతో కూటమి పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలలో మునిగి తేలుతున్నారు. అలాగే 2019 ఎన్నికలలో వచ్చిన టిడిపి, జనసేన ఓట్లు సంఖ్య సుమారు లక్షా ఐదు వేల ఓట్లు పైనే కూటమికి ఉండడం పైగా వైసిపి పార్టీకి ప్రజలలో తీవ్రంగా వ్యతిరేకత ఉండడంతో పార్టీలో నుండి మరిన్ని ఓట్లు కూటమి గెలుపుకు మరింత సహకరించడం జరుగుతుందని. దీంతో ఆ ఓట్లు తమ పార్టీకి మెజార్టీ పెరిగే దిశగా తమ పార్టీ దూసుకుపోతుందని. కాకినాడ రూరల్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో 30,000 వేలు ఓట్లు మెజార్టీతో గెలుస్తామని బిజెపి, టిడిపి, జనసేన, కూటమి నాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో కాకినాడ రూరల్ ప్రజలు,ప్రతి ఒక్కరూ చెబుతున్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో తెలుగు తమ్ముళ్లు రచ్చ

**- కూటమిని రోడ్ ఎక్కించిన ఫోటో వివాదం - వాయిదా పడ్డ ఆత్మీయ సమ్మేళనం**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడి ద్వారకామయి గార్డెన్స్ లో సోమవారం తెలుగుదేశం జనసేన బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తెలుగు తమ్ముళు రచ్చ రచ్చ చేశారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు ఆత్మీయ సమ్మేళనాన్ని బహిష్కరించి దగ్గర్లో ఉన్న తెదేపా కార్యాలయానికి తరలి వెళ్లిపోయారు. సోమవారం రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, రాజానగరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్స్ లో తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఫోటో లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లు అభ్యంతరం తెలుపుతూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. దీంతో వేదిక మీద ఉన్న తెదేపా నాయకులు కిందకి దిగి వెళ్లి పోవడంతో సమావేశం రసాభాసగా మారింది. అలకపునిన తెలుగు తమ్ముళ్లను సద్ది చెప్పి వెనకకు తీసుకురావడానికి బత్తుల వెళ్లిడంతో వేదిక మీద పురందేశ్వరి ఒక్కరే వేదికపై మిగిలారు. ఇటువంటి క్లిష్ట సమయంలో ఆమె నిగ్రహంగా సుమారు గంటసేపు వేదిక పై కూర్చోవడం గగనార్హం. మొత్తం మీద ఆత్మీయ సమ్మేళనం కాస్త వికటించి, తెదేపా, భాజపా రెండు పార్టీల్లో ఉన్న గ్రూపుల విభేదాల కాస్త రచ్చ ఎక్కాయి. రాజమహేంద్రవరం పార్లమెంటరీ మహిళా అభ్యర్థి, స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తె, జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు అయిన దగ్గుపాటి పురందేశ్వరికి రాజా నగరం నియోజకవర్గంలో చిన్న విషయం కాస్త రచ్చకెక్కి మూడు పార్టీల పరువు వీధిన పడడం అత్యంత దురదృష్టం.

# అమలాపురంలో ఘనంగా అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్' జన్మదిన వేడుకలు పట్టణ అల్లు అర్జున్ ఫాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వర్రే శేషు ఆధ్వర్యంలో స్థానిక గీతా ఆశ్రమం నందు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు బర్త్ డే కేకు కట్ చేసి అల్లు అర్జున్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, గోవులకు దాణా నిమిత్తం 5116 రూపాయలు ఆశ్రమం చైర్మన్ ఆకుల బాబికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు యేడిద శ్రీను, పడాల నానాజీ, కోకా రాంబాబు, వర్రే రవి, వి.చరణ్, శుంగవరపు ప్రసాద్, సాయి రాంబాబు, గుద్దటి మధు, మణికంఠ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# పారదర్శక పాలనకు పట్టం కట్టండి

**- వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ అభ్యర్థి కురసాల కన్నబాబు**



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ పారదర్శక పాలన చేస్తున్న వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని కాకినాడ రూరల్ లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కాకినాడ రూరల్ అభ్యర్థి కురసాల కన్నబాబు తెలిపారు. మండలంలోని కొవ్వాడ గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఐదేళ్ల పాలనలో ఎలాంటి అవినీతి లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు అందిందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ప్రజలు గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించి ఓటు వేయాలని కోరారు. మరోసారి సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లో వచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక కార్యక్రమాలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మళ్లీ పదవి వస్తే మరింత మందికి మంచి చేయవచ్చని, అందుకు ప్రజలంతా తనను ఆశీర్వదించాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారిని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ దళాలతో కలిసి పోలీస్ కవాతు



**కాకినాడ రూరల్ విశ్వంవాయిస్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుత ఓటింగ్ను కాంక్షిస్తూ కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి, రేపూరు గ్రామాల్లో సీఆర్పీఎఫ్ దళాలతో కలిసి పోలీస్ కవాతు నిర్వహించాయి. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ సీఐ కే. శ్రీనివాస్, ఇంద్రపాలెం ఎస్సై మణికుమార్, ఇంద్రపాలెం పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం గంగనాపల్లి, రేపూరు గ్రామాల్లో 100మంది సీఆర్పీఎఫ్ దళాలు కవాతు నిర్వహించాయి. కాకినాడ రూరల్ ప్రజలకు ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛాయుత ఓటింగ్పై భరోసా కల్పించేందుకు సీఆర్పీఎఫ్ దళాలతో ర్యాలీ నిర్వహించినట్లు సీఐ కే. శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంతవాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడటమే కవాతు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. శాంతిభద్రతలను పరిరక్షించడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే ధ్యేయమని వారు పేర్కొన్నారు.

# కొత్తపేటలో జరిగిన అసెంబ్లీ సమావేశానికి ముఖ్య అతిథిగా యాళ్ల దొరబాబు





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

కొత్తపేట అసెంబ్లీ సమావేశం అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ఆధ్వర్యంలో కొట్టపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ల దొరబాబు హాజరై మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించాలని కోరడం జరిగింది కొత్తపేట ఎన్డీఏ అభ్యర్థి బండారు సత్యా నందరావు మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజి వేమ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో ప్రచారంలో దూసుకు వెళ్తున్న బుచ్చిబాబు

**- అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి**

**- కాట్రేనికోన మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజుతో కలిసి జోరుగా సాగుతున్న ప్రచారం**



**కాట్రేనికోన మండలం విశ్వం వాయిస్ న్యూస్**

ఎన్నికల ప్రచారంలో ప్రతి అడుగూ కూటమి వైపే మొగ్గు చూపుతోందని తెలుగుదేశం పార్టీ అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ముమ్మిడివరం నియోజకవర్గంలో ఘన విజయంతో టీడీపీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుతో కలిసి ఆయన కాట్రేనికోన మండలం దొంతుకుర్రు, పల్లంకుర్రు పంచాయతీల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 6 గ్యారంటీల ఉమ్మడి మేనిఫెస్టోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. పథకాల పేరుతో వైసీపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి, ప్రజలను నిలువునా ముంచిందని విమర్శించారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో రాష్ట్రాన్ని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మేలు చేయనున్న టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**డ్రగ్స్, గంజాయి, రౌడీలు గుండాలు, భూకబ్జాలు, పేకాట క్లబ్బులు, బ్లేడ్ బ్యాచ్, క్రికెట్ బెట్టింగ్**

# ముఠాలకు అడ్డాగా కాకినాడ నగరం

**34వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కొండబాబు**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**


ప్రశాంత వాతావరణం గల నగరంగా పేరు గాంచిన కాకినాడ నగరాన్ని వైసిపి ఐదేళ్ల కాలంలో డ్రగ్స్, గంజాయి, రౌడీలు గుండాలు, భూకబ్జాలు, పేకాట క్లబ్బులు, బ్లేడ్ బ్యాచ్, క్రికెట్ బెట్టింగ్ ముఠాలకు అడ్డాగా కాకినాడ నగరాన్ని మార్చివేసి దోపిడీ పాలన సాగిస్తున్నారని, ఐదేళ్ల కాలంగా కాకినాడ నగరంలో కొనసాగుతున్న వైసీపీ అరాచక పాలనను తరిమి కొట్టడానికి కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 34 వ డివిజన్ బ్యాంక్ పేట నందు సోమవారం కొండబాబు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచార%శీ% నిర్వహించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం కూటమి చేపట్టబోయే సంక్షేమ పాలన, ప్రజలకు అందించే సంక్షేమ పథకాలతో పాటు కాకినాడ నగరానికి చేపట్టే అభివృద్ధిని వివరిస్తూ సూపర్ సిక్స్ మేనిఫెస్టోను అందించి ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలు, మహిళలు, యువత, అడుగడుగునా కొండబాబుకు హారతులతో పూలమాలలతో బ్రహ్మరథం పట్టారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణము గల నగరంగా పేరు గాంచిన కాకినాడ నగరాన్ని వైసిపి ఐదేళ్ల పాలనలో డ్రగ్స్, గంజాయి, రౌడీలు, గుండాలు, భూకబ్జాలు, పేకాట క్లబ్బులు, బ్లేడ్ బ్యాచ్, క్రికెట్ బెట్టింగ్ ల ముఠాల అరాచకాలతో కాకినాడ నగర పేరు ప్రఖ్యాతలను ప్రస్తుత పాలకులు నాశనం చేశారని, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉద్యోగ యువతను ఆదుకోవలసిన పాలకులే అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని గంజాయి, క్రికెట్ బెట్టింగ్ లకు అడ్డాగా మార్చడంతో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత చెడు వ్యసనాలకు బానిస అయి గంజాయి, క్రికెట్ బెట్టింగ్ ముఠాల చేతుల్లోకి చేరి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునేలా దోపిడి పాలన సాగిస్తున్నారని, మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన తెలుగుదేశం కూటమి అధికారంతోనే సాధ్యమని, ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారం చేపట్టవలసిన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఏర్పడిందని, రానున్న ఎన్నికలో కాకినాడ నగర ప్రజలు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఓటు అనే ఆయుధంతో వైసీపీ అరాచక పాలనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పొంగా బుజ్జి, బంగారు సత్యనారాయణ, బోను శ్రీను, ఆలీషా, నక్కా సూరిబాబు, గబ్బర్ సింగ్, బచ్చు కృష్ణ, పొంగా సాయి, పొంగ సత్య, తేనల సుధారాణి, జనసేన నాయకులు చింతకాయల చిన్ని, పులుపుకూర శ్రీనివాస్, దొడ్డి చిన్నా, అప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జె. నివాస్**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జిల్లాలో అన్ని పంచాయితీలతో పాటు అన్ని ఆవాసాలలో పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జె.నివాస్.. వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, పనిదినాలు, తాగునీటి సరఫరా, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర ఇతర ప్రాధాన్యత అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలన్నారు. ప్రధానంగా జిల్లాలో అన్ని పంచాయితీలతో పాటు అన్ని ఆవాసాలలో ఉపాధి పనులు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి కూలీల దినసరి వేతనం రూ.272 నుంచి రూ.300 పెరిగిన నేపథ్యంలో అధికారులు ఉపాధి కూలీల సంఖ్య, పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి కూలీలు వడదెబ్బ గురికాకుండా పని సమయం ఉదయం 6 గంటల నుంచి 10:00 గంటల వరకు ఉండేలా చూడాలన్నారు. పని చేసే ప్రాంతంలో తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో డా.డి.తిప్పే నాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీపీవో కె.భారతి సౌజన్య, ఏపీఈపీడీసీఎల్ ఈఈ జి.ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, కాకినాడ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన నూకాలమ్మవారి ఆలయం




**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడలోని పెద్ద మార్కెట్లో ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. సోమవారం పర్వదినాన అమావాస్య రావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు కాకినాడ నగర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేస్తున్నామని ఈఓ ఎస్ సత్యవాణి తెలిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అన్ని సౌకర్యాలను భక్తులకు మంచినీరు, చిన్నారులకు పాలు అందజేస్తున్నట్లు డీఈఓ పులి నారాయణమూర్తి తెలిపారు.

# ఆస్తి పన్ను పై ఐదు శాతం రిబేటు

**30 లోపు చెల్లించే వారికి అవకాశం సచివాలయాల్లో పన్నుల స్వీకరణ**

**కమిషనర్ జే. వెంకటరావు వెల్లడి**



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ను ఏక మొత్తంగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ కల్పిస్తూ పుర పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు చెప్పారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు పన్ను చెల్లించే వారికి ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. పన్ను బకాయిలో ఐదు శాతం తగ్గించి చెల్లించవచ్చునన్నారు. అన్ని సచివాలయాల్లోనూ, నగరపాలక సంస్థ కార్యాలయంలోనూ పన్ను చెల్లించవచ్చునన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర పన్నును ఒకేసారి చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించాలని కమిషనర్ కోరారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 09 ఏప్రిల్ 2024




www.viswamvoice.com



# పట్టువీడని విక్రమార్కుడు చలమలశెట్టి సునీల్ ...?!

**కాకినాడ ఎంపి అభ్యర్థిగా మూడు సార్లు ఓటమి**

**ఐనా నాలుగో దఫా కూడా పోటీకి సై**

**సునీల్ పోటీపై ఆసక్తికరమైన చర్చ**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం చాలా కీలకమైనది. ఇక్కడ నుంచి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, తోట గోపాలకృష్ణ, రెబల్‌స్టార్ కృష్ణంరాజు, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం, తోట నరసింహం, వంగా గీత వంటి కీలక నేతలు గెలుపొందారు. ఇక్కడ నుంచి గతంలో చలమలశెట్టి సునీల్ మూడు దఫాల్లో మూడు రాజకీయ పార్టీల నుంచి మూడు సార్లు పోటీ చేసినప్పటికీ ఈ మూడు సార్లూ కూడా ఓటమిని చవిచూసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఆయన కాకినాడ పార్లమెంటు ప్రాదేశిక నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థి విజేతగా ప్రజల మన్నలను పోందలేక పోయారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి చరిత్ర సృష్టించడం సర్వ సాధారణమే. ఐతే దీనికి భిన్నంగా హ్యాట్రిక్ పరాజయాలతో సునీల్ సరికొత్త రికార్డును సృష్టించారు. వ్యాపారవేత్తగా విజయుడైన చలమలశెట్టి సునీల్ కు కాకినాడ ఎంపీ కావాలన్నది మాత్రం సుధీర్ఘ కాల స్వప్నం కావడంతో రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చి 15 ఏళ్లుగా గెలుపు కోసం అహర్నిశలూ ప్రయత్నిస్తూనే ఉన్నారు. కాకినాడ పార్లమెంటు సభ్యునిగా ఆయన పోటీ చేసిన ప్రతీ సారీ కూడా రాజకీయ పార్టీలను మారగా.. పోటీ చేసిన మూడు సార్లూ ఓటమి పాలయ్యారు. ఐతే పోగొట్టుకున్న చోటనే వెదుక్కోవాలి అనే సామెతను నిజం చేస్తూ నాలుగో సారి కూడా ఆయన పట్టు వీడని విక్రమార్కుడిలా ఈ 2024 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల బరిలో కూడా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కాకినాడ ఎంపీ అభ్యర్థిగా నాలుగవ సారి కూడా పోటీలోకి దిగుతున్నారు.

జన్మతః కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శాసనసభ నియోజక వర్గం ప్రత్తిపాడు మండలం వీరవరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నేత చలమలశెట్టి సునీల్ మాజీ ఎంపీ తోట సుబ్బారావుకు బంధువు. విద్యాధికుడైన సునీల్ వ్యాపార రీత్యా లండన్ లో స్థిరపడి, ఆ దేశ పౌరురాలినే వివాహం చేసుకున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన సునీల్ ఆర్థికంగా స్థితిమంతుడు. పారిశ్రామిరంగంలో అగ్రగామి దిగ్గజంగా ఎదిగిన సునీల్ గ్రీన్ కో కంపెనీ ప్రమోటర్‌గా ఉన్నారు. ఆయనకున్న పవర్ ప్రాజెక్టులు, కాంట్రాక్టు వ్యాపారాలను సోదరుడు చూసుకుంటారు. మంచి వ్యాపారవేత్తగా విజేత అయిన చలమలశెట్టి సునీల్ రాజకీయాల్లో కూడా తన సత్తా చాటాలని 15 ఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ నేపధ్యంలో అవసరం ఐనప్పుడల్లా భారత దేశానికి వచ్చి కాకినాడ పార్లమెంటు రాజకీయాల్లో సునీల్ క్రియాశీలకంగా కార్యకలాపాలను కొనసాగిస్తూ ఉన్నారు. ముచ్చటగా మూడు సార్లు ఓడిపోయినా పట్టు వీడకుండా అదృష్టాన్ని పరీక్షించు కుంటూనే ఉన్నారు. ఆయనది బలమైన కాపు సామాజిక వర్గం కావడంతో పాటు ఆయనకు పుష్కలమైన ఆర్థిక వనరులు ఉండటంతో ఆయనకు ఏదొక రాజకీయ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిత్వం లభిస్తోంది.

**2009 లో ప్రజారాజ్యం పార్టీ నుంచి ఓటమి ...**

చలనచిత్ర రంగ ప్రముఖ నటుడు కొణిదెల చిరంజీవి మస్తిష్కం నుంచి 2009 లో ప్రజారాజ్యం రాజకీయ పార్టీ ఆవిర్భావంతో చలమలశెట్టి సునీల్ కాకినాడ ఎంపీ అభ్యర్థిగా అనూహ్యంగా ఒక్క సారిగా తొట్ట తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ రంగ తెరపైకి వచ్చారు. కాకినాడ లోక్‌సభ స్థానం పరిధిలో ఆయన సామాజిక వర్గం ఓట్లు గణనీయంగా ఉండడంతో ప్రజారాజ్యం పార్టీ ఎంపీ టికెట్ సాధించి 2009 లో బరిలోకి దిగారు. అదే సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ సిటింగ్ ఎంపీ మల్లిపూడి మంగపతి పళ్లంరాజుపై తలపడ్డారు. హోరా హోరీ ప్రచారంతో దీటుగా పోటీ ఇచ్చారు. అయితే సునీల్ స్థానికేతరుడని, అసలు ఈయనకు భారతీయ పౌరసత్వమే లేదని, గెలిచినా అందుబాటులో ఉండరని సునీల్ ప్రత్యర్థులు ప్రచారం చేశారు. దీన్ని తిప్పికొట్టడం సునీల్‌కు బాగా కష్టమైంది. ఆ ఎన్నికల్లో పళ్లంరాజు 3,23,607 ఓట్లు (33.51 శాతం), సునీల్ 2,89,563 ఓట్లు (29.99 శాతం), తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని వాసంశెట్టి సత్య 2,58,046 ఓట్లు సాధించారు. పల్లంరాజు విజయం సాధించారు. కాపు సామాజికవర్గానికి చెందిన చలమలశెట్టి సునీల్ ఆ సామాజికవర్గం ప్రాబల్యం బాగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాతో సునీల్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. సునీల్ ఓడిపోయినా తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని వాసంశెట్టి సత్యను మూడో స్థానానికి పరిమితం చేసి తన రాజకీయ అరంగ్రేటాన్ని మాత్రం ఘనంగా చాటుకో గలిగారు.

**2014 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఓటమి ....**

2009 లో ప్రజారాజ్యం పార్టీలో చేరి రాజకీయ ఆరంగేట్రం చేసిన సునీల్ ఆ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పల్లంరాజు చేతిలో ఓటమిని చవి చూసాక ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యింది. దీంతో ఆ తర్వాత 2014లో రాష్ట్ర పునర్విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సునీల్ అదే కాకినాడ ఎంపీ స్థానం నుంచి మళ్లీ బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు కాపు సామాజిక వర్గం అభ్యర్థులకే టికెట్లను ఇచ్చాయి. తెలుగుదేశం తరపున తోట నరసింహం, కాంగ్రెస్ తరపున సిటింగ్ ఎంపీ పళ్లంరాజు బరిలో నిలిచారు. ఈసారి తెలుగు దేశం పార్టీ ఎంపీ అభ్యర్థి తోట నరసింహం చేతిలో సునీల్ ఓటమిని ఎదుర్కొన్నారు. తోట నరసింహం 46.76 శాతంతో 5,14,402 ఓట్లతో గెలిచారు. సునీల్ 46.45 శాతంతో 5,10,971 ఓట్లు సాధించి గట్టి పోటీని ఇచ్చినప్పటికీ కేవం 3,431 ఓట్ల స్వల్ప తేడాతో ఓడారు. కాంగ్రెస్ అభ్యర్థి పళ్లంరాజుకు కేవలం 1.80 శాతంతో 19,754 ఓట్లే రావడం గమనార్హం. ఈ రెండో దఫా కూడా సునీల్ రెండో స్థానానికే పరిమితం అయ్యినప్పటికీ పల్లంరాజును మాత్రం మూడో స్థానంలోకి నెట్టారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఓటమి పాలయ్యింది. అనంతర కాలంలో కూడా సునీల్ ఈ పార్టీ రాజకీయాల్లో కొన్నాళ్ల పాటు తనదైన శైలిలో చక్రం తిప్పారు. పార్టీలోకి మాజీ మంత్రి ముత్తా గోపాల కృష్ణను ఆహ్వానించారు. పార్టీ కాకినాడ సిటీ కోఆర్డినేటర్‌గా ఉన్న ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి స్థానంలో ముత్తా గోపాల కృష్ణ కుమారుడు శశిధర్‌ను నియమించేలా అధిష్టానాన్ని సునీల్ ఒప్పించారు. 2017లో జరిగిన కాకినాడ మేయర్ ఎన్నికల్లో కూడా సునీల్ కీలకంగా వ్యవహరించారు. అయితే ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఆ తర్వాత సునీల్ అధికార తెలుగు దేశం వైపు మొగ్గు చూపారు.



**2019 లో తెలుగు దేశం పార్టీ నుంచి ఓటమి ....**

2914 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఓటమి తర్వాత ఆ పార్టీని వీడిన చలమలశెట్టి సునీల్ 2019లో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి తన అదృష్టాన్ని మూడో సారి కూడా పరీక్షించుకున్నారు. ఈ సారి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అనూహ్యంగా వంగా గీత బరిలోకి దిగారు. అలాగే జనసేన పార్టీ తరపున జ్యోతుల వెంకటేశ్వరరావు పోటీ చేశారు. ఐతే ఈసారి సునీల్ తన సమీప ప్రత్యర్థి వంగా గీత చేతిలో ఓటిమిని చవిచూశారు. వంగా గీత 43.47 శాతంతో అత్యధికంగా 5,37,630 ఓట్లను సాధించారు. సునీల్‌పై 25,738 ఓట్ల ఆధిక్యంతో వంగా గీత విజయాన్ని సాధించారు. ఆమెకు సునీల్ గట్టి పోటీనిచ్చి కూడా 41.38 శాతంతో 5,11,892 ఓట్లు సాధించి తన మొదటి, రెండవ ఎన్నికల ఫలితాల మాదిరిగానే ఈ మూడో సారి కూడా ద్వితీయ స్థానానికే పరిమితం అయ్యారు. జనసేన అభ్యర్థి జ్యోతుల వెంకటేశ్వరరావు 10.72 శాతంతో 1,32,648 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో సునీల్ తో పాటే తెలుగు దేశం పార్టీ కూడా ఓడిపోయింది.

**ఈ 2024 లో వైఎస్సార్ పార్టీ నుంచి పోటీ ....**

2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత కొంత కాలం పాటు రాజకీయ మౌనం వహించిన చలమలశెట్టి సునీల్ 2023 ఆగస్టులో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత లండన్ వెళ్లిపోయారు. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వంతో సునీల్ కు సన్నిహిత సంబంధాలు ఉండటం తోబాటు సునీల్ కుటుంబానికి చెందిన ప్రముఖ గ్రీన్‌కో ఎనర్జీ సంస్థ ఆంధ్రప్రదేశ్ లో పలు ప్రాజెక్టులను చేపట్టింది. ఫలితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రెండో సారి కూడా ఈ 2024 ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభ స్థానానికి చలమలశెట్టి సునీల్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఇప్పటికే వరుసగా ముచ్చటగా మూడు ఎన్నికల్లో కూడా ఓడిపోయిన సునీల్ నాలుగోసారి కూడా అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. తన రాజకీయ పనితీరును క్రియాశీలకంగా మెరుగు పరచుకుంటూ ప్రజల్లోకి వెళుతున్నారు. ఈ దఫా ఎట్టి పరిస్థితుల్లోనూ ఖచ్చితంగా విజయం సాధించి సభ్యునిగా పార్లమెంటులోకి అడుగు పెట్టాలని సునీల్ కంకణం కట్టుకున్నారు.

**నాలుగో సారైనా విజయం వరించేనా...**

2009 నుంచి 2019 వరకు జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికల్లోనూ కాకినాడ పార్లమెంటు స్థానం నుంచి మూడు పార్టీల తరుపన మూడు సార్లూ ఎన్నికల బరిలో నిలిచి ఓటమిని చవిచూసిన సునీల్ సొంత ఊరు పత్తిపాడు నియోజకవర్గం వీరవరం కావడంతో బంధువర్గమంతా కాకినాడ ఎంపీ పార్లమెంట్ పరిధిలోనే ఉన్నారు. మూడు సార్లు ఓడిపోయిన సునీల్‌పై జనాల్లో సానుభూతి పవనాలు వీస్తాయనే గట్టి అంచనా, నమ్మకంతో పార్టీ ఉన్నది. అందుకే జగన్ ఆచూతూచి సునీల్‌కు ఈ రెండో సారి కూడా టికెట్ ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలో కాకినాడ నగరం, కాకినాడ గ్రామీణం, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు పొత్తుతో రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన జనసేన నాయకుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. దీంతో సునీల్, ఉదయ్ శ్రీనివాస్ ముఖాముఖీగా తలపడ నున్నారు. ఐతే ఈ కాకినాడ పార్లమెంటు స్థానంలో జనసేన ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలు మూడుకు పైగా ఉన్నాయి. పైగా ఉదయ్ శ్రీనివాస్ స్థానికేతరుడు అనే ముద్ర ఉండనే ఉంది. ఈ స్థానికేతరుడు అనే ముద్రే సునీల్ ను తన తొలి పోటీలో ఓటమికి కారణం అయ్యింది. ఈ నేపథ్యంలో చలమలశెట్టి సునీల్ ఈ నాలుగో ప్రయత్నం ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాల్లో ఆసక్తికరమైన అంశంగా మారింది.

# ఆరోగ్యానికి ఎంతో మెరుగైనది ఉగాది పచ్చడి!

**రాజవొమ్మంగి వైద్యాధికారి డాక్టర్ సుష్మ**

**అల్లూరి సీతారామరాజు**

**జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**

**విశ్వం వాయిస్ న్యూస్ రాజవొమ్మంగి**

రాజవొమ్మంగి ప్రభుత్వ వైద్య అధికారి సుష్మ గారిని విశాఖ టుడే రిపోర్టర్ ఉగాది ఒక విశేషాలు తెలపమని ఉగాది పచ్చడి తినడం వల్ల వచ్చి ప్రయోజనాలు ఏమిటని అడగ్గా ఆమె మాట్లాడుతూ ముందుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపి ఉగాది ఒక విశేషాలు తెలిపారు తెలుగోళ్ళ పెద్ద పండుగ ఉగాది.. ఆ ఉగాది ప్రత్యేకం షడ్రుచుల పచ్చడే. ఆరోగ్య ప్రదాయినిగా ఉగాది పచ్చడికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. రుతుమార్పులు కారణంగా వచ్చే అనేక వ్యాధులకు దివ్య ఔషదంగా ఉగాది పచ్చడి పనిచేస్తుందని రాజవొమ్మంగి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కుసుమ వెల్లడించారు. తెలుగు సంవత్సరాది ఉగాది పచ్చడికి మన ఆరోగ్యానికి ముడిపడిన పలు విషయాలను గురించి డాక్టర్ కుసుమ సోమవారం పత్రికల వారికి వివరించారు. ఉగాది పచ్చడి తింటే ఆరోగ్యమని చెబుతూ, పచ్చడి లోని తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు కలగలపే ఈ దివ్య ఔషద రహస్యమన్నారు.ఉగాది పచ్చడిలో వాడే బెల్లం గురించి... ముఖ్యంగా, ఉగాది పచ్చడిలో వాడే బెల్లం శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపించడంలో సహకరిస్తుందన్నారు.వేపపువ్వు... ఉగాది పచ్చడిలో చేదు కోసం వాడే వేప పువ్వుకు పలు రకాలైన వ్యాధులతో పోరాడే శక్తి ఉందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోందన్నారు. శరీరంలోకి చేరి అనారోగ్యాలకు గురిచేసే క్రిములను నాశనం చేయడంలో వేపకు సాటి మరోటి లేదనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదన్నారు. రక్తాన్ని శుద్ధిచేసి అనేక చర్మ వ్యాధులను నివారించడంలోనూ, మధుమేహులకు సైతం చక్కటి ఔషదంగా వేప పనిచేస్తుందన్నారు.మామిడి



పిందెలు...అదేవిధంగా, పచ్చడి లో వినియోగించే మామిడి పిందెలు గురించి వివరిస్తూ.. మామిడి పిందెతో పచ్చడికి వగరు, రుచి వస్తుందని, ఇందులోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహకరిస్తుందన్నారు. వేసవి వేడి వల్ల వడదెబ్బ తగలకుండా డీ హైడ్రేషన్ బారినపడకుండా కాపాడుతుందన్నారు. గ్యాస్ట్రిక్, ఛాతీలో మంట వంటి సమస్యల్ని తొలగించడంతో పాటు పొట్టను శుభ్రంగా ఉంచడానికి మామిడిలోని పీచు పదార్థం సహకరిస్తుందన్నారు. కారం చర్మ ఇన్ఫెక్షన్ తో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కారం కు వున్నాయని, అలాగే ఇందులో వుండే క్యాప్సైచిన్ అనే పదార్థం నొప్పి నివారణిగా పనిచేస్తుందన్నారు. బరువును తగ్గించడంతో పాటు ముక్కు దిబ్బడ నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుందని వివరించారు. ఉప్పు గురించి... వేసవి కాలంలో శరీరం డీ హైడ్రేషన్ బారిన పడే ప్రమాదం ఎక్కువైనా సందర్భంలో ఆ సమస్య నుంచి విముక్తి పొందాలంటే తగినంత సోడియం శరీరానికి అందించాల్సి వుందన్నారు. ఉగాది పచ్చడిలో వినియోగించే ఉప్పు ఇందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా, నీరసాన్ని తరిమి కొట్టడంలో సహకరిస్తుందన్నారు.

చింతపండు... శరీరంలోని విష పదార్థాలను తొలగించేందుకు, తీసుకున్న ఆహారం లోని ఖనిజాలను శరీరం సులభంగా గ్రహించేందుకు చింతపండు సహకరిస్తుందన్నారు. అజీర్ణం వల్ల కలిగే అసౌకర్యానికి చెక్ పెట్టడం, శరీరంలోని కొలస్ట్రాల్ ని తగ్గించడంలో దీని పాత్ర కీలకమన్నారు. ఇన్ని షడ్రుచులు కలగలిపిన ఉగాది పచ్చడిని తప్పనిసరిగా ప్రతీ ఒక్కరూ సేవించాలని డాక్టర్ సుష్మ పేర్కొన్నారు.

**అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పనిచేయాలి**

**రాజ్యసభ సభ్యులు**

# రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

**ప్రభ న్యూస్ అల్లూరి జిల్లా బ్యూరో పాడేరు**



పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పాడేరులో జరిగిన నియోజకవర్గ ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అధ్యక్షతనలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అరుకు నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనూజ రాణి అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మత్స్యరాస వెంకట లక్ష్మీ పాడేరు, అరకు నియోజక వర్గాలు పరిశీలకులు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, పీలా వెంకట లక్ష్మీ శోభా హైమావతి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని మన గిరిజన గ్రామాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మారుమూల గ్రామాలు ఇప్పుడు చూస్తుంటే రహదారి సౌకర్యాలు, ఆరోగ్య సమస్యలు,త్రాగునీటి సమస్యలు తీర్చిన ఘనత మన ముఖ్యమంత్రి దే సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి గడపకు మేలు చేసి గిరిజన ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారు. మళ్లీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ పార్లిమెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరెన్నో మన ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు నియోజకవర్గాల ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు,%రూవీజ% చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు , ఎంపిటీసీలు,సర్పంచులు, %జీజూ% మండల కన్వీనర్లు,సోషల్ మీడియా కన్వీనర్లు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు డైరెక్టర్లు, గృహసారథులు, సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ప్రతినిధిగా వేణును గెలిపిద్దాం

**పిల్లి సుబ్రమణ్యం పిలుపు**

**శాటిల్కెట్ సిటీలో వైసిపిలో చేరిన ఆటో కార్మికుల**

**ఇచ్చిన హామీలను నెరవేర్చే 'జగన్'ను గెలిపిద్దాం**

**మంత్రి వేణు**

**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక :** నిరంతరం ప్రజల సమస్యలపై పనిచేసే బిసి సంక్షేమశాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు, లక్ష్మి గణపతి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పిల్లి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు. రూరల్ నియోజకవర్గం శాటిల్కెట్ సిటీలోగల లక్ష్మి గణపతి ఆటోయూనియన్‌కు చెందిన ఆటో కార్మికులు పెద్దఎత్తున ఆధివారం వైఎస్సార్ సిపిలో చేరారు. స్థానిక శాటిల్కెట్ సిటీ కళ్యాణ మండపం వద్ద పిల్లి సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి వేణుగోపాలకృష్ణ పాల్గొని పార్టీలో చేరిన ఆటో యూనియన్ నాయకులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పిల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షునిగా మీ సమస్యలపై ఎళ్ళవేళలా అండగా ఉండి పనిచేశానన్నారు. ఇకపై మీకు ఎటువంటి సమస్య వచ్చినా మంత్రి వేణు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు ప్రతినిధిగా మన ముందుకు వచ్చిన వేణును రూరల్ నియోజకవర్గంలో అత్యధిక



మెజార్టీతో గెలిపించుకోవడానికి సైనికుల్లా పనిచేద్దామని పిలుపునిచ్చారు. మంత్రి వేణు మాట్లాడుతూ 58 నెలల పాలనలో జగన్ అందరి మన్ననలు పొందారన్నారు. అన్ని వర్గాల ప్రజల సాధకబాధకాలు అర్థం చేసుకుని అందుకు తగ్గట్టు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మరో నెల రోజుల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో వైకాపా తప్పకుండా విజయం సాధిస్తుందని, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు కాదని, మన ఓటు ద్వారా మన పేదలు, మన రైతన్న, మన పిల్లలు, మన అక్కచెల్లెలు, మన అవ్వాతాతల భవిష్యత్తును నిర్ణయించేందుకు జరుగుతున్నాయన్నారు. మనం వేసే ఈ ఓటుతో మన కుటుంబానికి చెందినవారి తలరాతలు మారతాయన్నారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఈ యుద్ధానికి మీరంతా సిద్ధమేనా అని మంత్రి వేణు పిలుపునిచ్చారు. జగన్ను ఓడిరచాలని కూటమి చూస్తుంటే పేదలను గెలిపించాలని జగనన్న చూస్తున్నారన్నారు. ఈ యుద్ధంలో మరో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకునేందుకు జగనన్నతో పాటు మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు వైకాపా విజయానికి మనమంతా సైనికుల్లా పని చేసి తన విజయానికి కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు. పార్టీకోసం నెలరోజులు మీరంతా పనిచేస్తే తాము ఐదేళ్ళపాటు అండగా నిలబడి పనిచేస్తామని ఎంపి అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ సతీమణి గూడూరి రాధిక అన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈర్యక్రమంలో దుంగా రాజు, లంకా శివ, షేక్ బషీర్, వాసంశెట్టి కిరణ్, మెడపాటి వాసు, యర్రా వాసు, కంచే దుర్గ, పెద్ద ఎత్తున మహిళలు పార్టీలో చేరారు. వైసిపి యువ నాయకులు పిల్లి సిరిబాల, మాజీ కార్పొరేటర్ పిల్లి నిర్మల, మేడి త్రిమూర్తులు, బొమ్మ శ్రీను, మాజీ సర్పంచ్ రుంకాని రమణమ్మ, బత్తిన అప్పారావు, పిల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# గైట్ కళాశాలకు నాక్ ఏ++గ్రేడ్ గుర్తింపు



**రాజానగరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) అటానమస్ కళాశాల 3వ కాన్సిక్యూటివ్ సైకిల్ లో అత్యంత ప్రతిష్టాత్మకమైన నాక్ ఏ++గ్రేడ్ గుర్తింపును సాధించిందని గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కే .శశికిరణ్ వర్మ సోమవారం తెలిపారు. దీనితో అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశాలలో ఒకటిగా గైట్ నిలిచిందని చెప్పారు. నాక్ పీర్ టీం గత నెల 27,28 తేదీల్లో గైట్ కళాశాలను సందర్శించి రెండు రోజులపాటు కళాశాలలోని బోధన, మౌలిక వసతులు వంటి వాటిని ప్రత్యక్షంగా పరిశీలించి వెళ్ళిందని చెప్పారు .అనంతరం గైట్ అటానమస్ కళాశాల నాక్ ఏ ంం గ్రేడ్ సాధించిందని తెలిపారు. 2013లో జరిగిన నాక్ ఫస్ట్ సైకిల్లో ఏ గ్రేడును 2018లో జరిగిన నాక్ రెండో సైకిల్ లో ఏ ం గ్రేడ్ ను సొంతం చేసుకున్న గైట్ కళాశాల ప్రస్తుతం జరిగిన మూడవ కాన్సిక్యూటివ్ సైకిల్ లో ప్రతిష్టాత్మకమైన నాక్ ఏ ంంగ్రేడ్ పొందిందన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషితో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) చే ఈ గ్రేడ్ సాధించినట్లు చెప్పారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ ప్రసాద్, డాక్టర్ టి.జయానంద కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎం ఎం ఎస్ శర్మ, బోధన మరియు బోధనేతర సిబ్బందిని విద్యార్థినీ విద్యార్థులను మేనేజింగ్ డైరెక్టర్ శశి కిరణ్ వర్మ అభినందించారు.

# జోరుగా ఇంటింటా ' పబ్బినీడి పాపారావు' ప్రచారం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆపార్టీ నాయకుడు పబ్బినీడి పాపారావు కోరారు. కాకినాడ రూరల్ లోని కరప మండలం గురజనాపల్లిలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాపారావు మాట్లాడుతూ కాకినాడ రూరల్ శాసన సభ్యులుగా కురసాల కన్నబాబుని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ ని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ తిరిగి మరింత లబ్ధి పొందాలంటే వైఎస్సార్ సీపీనే మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. ఇంతవరకూ ఏప్రభుత్వం చేయని విధంగా సీఎం జగనన్న అంగీకరింపచేసి ఎమ్మెల్యే కన్నబాబు సాల్ట్ భూములు కొనుగోలుచేసి 700 మందికి ఇళ్లస్థలాలు ఇచ్చారని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను పాపారావు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అనసూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు జొన్నలగడ్డ కృష్ణమూర్తి, పార్టీనాయకులు పబ్బినీడి వీరబాబు, మామిడాల గౌతమ్, బొడ్డు అప్పారావు, పాపారావు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వేళంగి గ్రామవలంటీర్



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
కాకినాడ రూరల్ లోని కరప మండలం వేళంగి గ్రామ సచివాలయం-1 పరిధిలో గ్రామవలంటీర్ గా సేవలందిస్తున్న శెట్టిబలిజ కులమునకు చెందిన మూషిణి రామసురేష్ తనవలంటీర్ పోస్టుకు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. గ్రామకార్యదర్శి పబ్బినీడి శ్రీనివాస్ కు రామసురేష్ తనరాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా రామసురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అవ్వా తాతలకు మా చుట్టూ పక్కల ప్రజలకు సేవ చేసేందుకు వాలంటీర్ గా అవకాశం కల్పించారన్నారు. ఎన్నికల కమీషన్ గ్రామవలంటీర్లను పింఛన్ల పంపిణీకి, ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలన్న నిబంధనతో వలంటీర్ పోస్టుకు రాజీనామా చేయడం జరిగిందన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా భావించి పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలన్న తపనతో వలంటీర్ పోస్టుకు రాజీనామా చేసినట్టు ఆయన తెలిపారు. ఇప్పటినుంచి ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే కన్నబాబు గ్రామంలో చేసిన అభివృద్ధిని, ఇచ్చిన ఇళ్లస్థలం పట్టాల, ఇతర సంక్షేమపథకాలను ఓటర్లకు వివరించి, ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా మళ్లీ కన్నబాబును, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ను గెలిపించి జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తానన్నారు.

# జోరుగా హుషారుగా ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ

**దారి పొడవునా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం - మండుటెండను కూడా లెక్క చేయకుండా వేల సంఖ్యలో జనం**

**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో వైయస్సార్ సిపి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి గూడూరు శ్రీనివాస్ ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ కొంకుదురు గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దర్శనం చేసుకుని ప్రారంభించారు. పందలపాక, ఉలపల్లి, బిక్కవోలు, బలభద్రపురం, తొస్సిపూడి, కోమరిపాలెం గ్రామాలు మీదగా సాగింది..ఏ ఊరిలో చూసిన బారి ఎత్తున జనం వచ్చారు మహిళలు ఎక్కడకిఎక్కడ హారతులు తో స్థానిక ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.. మండుటెండను కూడా లెక్కచేయకుండా అభిమానులు కార్యకర్తలు నాయకులు వేల సంఖ్యలో బైకుల మీద వచ్చారు దారి పొడవునా ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ జనసంద్రహాన్ని చూసిన వారందరూ ఇక్కడికి వస్తుంది స్థానిక ఎమ్మెల్యేనా లేక సీఎం జగనన్న కానీ వస్తున్నారా ఆశ్చర్యానికి లోనయ్యారు కుంకుదురు గ్రామానికి చెందిన నియోజవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నేకూరి రాజు ఆధ్వర్యంలో ఇందిరానగర్ వైఎస్ఆర్సిపి యూత్ "అనపర్తి గడ్డ డాక్టరన్న అడ్డా" అనే నినాదాలలు, బ్యానర్లతో బైక్ ల మీద వచ్చిన యువత ఈ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ గుమ్మడికాయలతో దిష్టి తీసి కార్యక్రమాన్ని ప్రారంభించారు పందలపాక మీద నుండి సాగిన ఈ ర్యాలీ బిక్కవోలు ఆర్ఎస్ పేట చేరుకుని అక్కడ వై డి ఆర్ యూత్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు క్రేనులతో భారీ పుష్పగుచ్ఛం ,గజమాల వేశారు అనంతరం బలబద్రపురం చేరుకున్న ఈ ర్యాలీ గ్రామ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ ఎంపీటీసీలు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పుష్ప మాలలతో ఘన స్వాగతం పలికారు,తొస్సిపూడి గ్రామంలో భారీ బాణాసంచా కాలుపులతో స్వాగతం పలికారు తర్వాత కొమరిపాలెం చేరుకున్న ఈ ర్యాలీ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (సత్తిబాబు యువసేన) ఆధ్వర్యంలో పుష్ప వర్షంతో ఘన స్వాగతం పలికారు అనంతరం స్థానిక కోదండరామ రైస్ మిల్లులో వచ్చిన ప్రజలకు విందు ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తో పాటు తో పాటు రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరు శ్రీనివాస్,బిక్కవోలు జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ, ఎంపిపి కొవ్వూరి జ్యోతిర్మయి సత్యనారాయణ రెడ్డి(సత్తిబాబు),ఏఎంసీ చైర్మన్ సబ్బేళ్ళ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు









పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) ,బిక్కవోలు మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు ,వైస్సార్సీపీ నాయుకులు కార్యకర్తలు ,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాతేరు జగజ్జీవన్ రావ్ పేట నుంచి వైసీపీలోకి భారీగా చేరికలు

**- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి వేణు**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామం బాబు జగజీవన్ రామ్ పేట నుంచి 28వ డివిజన్ ఇన్చార్జ్ బిల్డర్ చిన్నా ఆద్వర్యంలో 300 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పార్టీలో చేరిన ఉండ్రాజవరపు సూర్య, పోసుపో రత్నరాజు, తానేటి జెమిని, ఉండ్రాజవరపు పవన్ కుమార్, పోసుపో దినేష్, కంకిపాటి దినేష్, కోమ్ము వివేక్, రమణ, శ్రీనివాస్, స్పందనకుమార్లతో పాటు మిగిలిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి మళ్లీ రానున్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆదరణ చల్లని చూపు ఉన్నంతవరకు జగనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఎన్ని పార్టీలు... ఎన్ని జెండాలు... ఎన్ని అజెండాలతో వచ్చిన జగన్ చరిష్మా ముందు ఎవరు నిలబడలేరని అన్నారు. 2019లో చంద్రబాబును తిరస్కరించిన ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా తిరస్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించారని, ప్రజల అవసరాలకు తగ్గట్టుగానే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మళ్లీ



అధికారంలోకి రావడం ఖాయమని, ప్రస్తుతం అమలు చేసిన సంక్షేమ పథకాలకు దీటుగా మరిన్ని పథకాలు జగన్ అమలు చేస్తారన్నారు. అయితే ప్రజలు ఆశీర్వదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట కళ్యాణ్, కోల్లి నాని, బోట్ రాము, సంకు సత్తిరాజు, దువ్వాడ గౌరి,కంకినాటి నాగేశ్వరరావు, కంకినాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చడానికి సంపద సృష్టించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు

**ఎన్డీయే కూటమితోనే అన్నివర్గాలకు మేలు కొత్తపేట ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రియల్ 8. విశ్వం వాయిస్ న్యూస్ :** జగన్ పాలనలో అప్పుల మయంగా మారిన ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చడానికి సంపద సృష్టించే నాయకుడు నారా చంద్రబాబునాయుడని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లల్లో అందించగల సమర్థుడని, విభజిత రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన చంద్రబాబు పాలన ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ పెద్దపేట వేసిందని గుర్తు చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పైన మొదటి సంతకం చేస్తానని చంద్రబాబు ప్రకటించారని గుర్తుచేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేసి నిరుద్యోగుల భవిష్యత్తు మారుస్తుందని తెలిపారు. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు వేస్తామని అన్నారు. ప్రతి ఏటా రైతుకు 20 వేలు సాయంగా వేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఇస్తామని అన్నారు. వృద్ధుల, వితంతువుల పెన్షన్ 4 వేల రూపాయలు అందిస్తామని అన్నారు. వైసీపీ పాలనలో మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని ఇటీవలే నమాజ్ చేసి తిరిగి వస్తున్న మహిళపై వైసీపీ నేత దాడి చేయడం ఇందుకు నిదర్శనం అని అన్నారు. వైసీపీ అరాచకాల వల్ల మిస్బా, అబ్దుల్ సలీమ్ కుటుంబాలు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలకు



న్యాయం జరిగిందని మరలా ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4 శాతం రిజర్వేషన్లు అందిస్తామని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇంటికల కలగానే మిగిలిపోయిందని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనసేన పవన్ కళ్యాణ్ మద్దతుతో, మోదీ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని పూర్తిస్థాయిలో కొనసాగిస్తామని తెలిపారు.

# యన్ డి ఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలి

**కొత్తపేట ఏప్రియల్ 8. విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల సమావేశం రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ అయినవెల్లి సత్తిబాబు అధ్యక్షత న కొత్తపేట కాపు కళ్యాణ మండపం లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా యాన్ డి ఎ కొత్తపేట నియోజకవర్గ అభ్యర్థి బండారు సత్యానందరావు మరియు జిల్లా బీజేపీ అధ్యక్షుడు యళ్ల దొరబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమ,జాతీయ బీజేపీ నాయకులు పురిఘళ్ల రఘురామ్ పాల్గొన్నారు. యన్ డి ఎ కొత్తపేట నియోజకవర్గ అభ్యర్థి సత్యానందరావు మాట్లాడుతూ ప్రపంచనికే విశ్వగురువు గా ఉన్న నరేంద్రమోదీ ఆధ్వర్యంలో యన్ డి ఎ కూటమి కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది అని మోడీ ఆధ్వర్యంలో హ్యాట్రిక్ ప్రధాన మంత్రి గా కొనసాగుతారు అని అదే విధంగా రాష్ట్రంలో చంద్రబాబు ఆధ్వర్యంలో యన్ డి ఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని అది రాష్ట్ర అభివృద్ధి కి దోహద పడుతుంది అని ,రాష్ట్రంలో 5 సంవత్సరాలు అభివృద్ధి కుంటి పడింది అని దాన్ని గాడి లో పెట్టి అభివృద్ధి సాధించాలి అంటే కచ్చితంగా యన్ డి ఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ,అదే విధంగా నన్ను ఎమ్మెల్యే గెలిపించే విధంగా ప్రతీ బీజేపీ కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లిమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోక సుబ్బారావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, చీపురుమెల్లి శ్రీనివాసరావు , అసెంబ్లీ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్, మండల అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి, నాగిరెడ్డి స్వామి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శిష్ట కుటుంబ రావు, జిల్లా బీజేపీ కార్యదర్శి గోల కోటి




వెంకటేశ్వరరావు,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వీళ్ల దొరబాబు, యస్ సి మోర్చా అధ్యక్షుడు పోనుగుపాటి శ్రీనివాస్ ,కంకటల నాని,కిసాన్ మోర్చా రమేష్ వర్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు సంపతి కనకేశ్వరవు,కోటిపల్లి సుబ్రహ్మణ్యం, యస్ సి మోర్చా ఉపాధ్యక్షుడు బల్ల రాజు,యువ మోర్చా మండల అధ్యక్షుడు కిరణ్,మద్దం శెట్టి శ్రీనివాస్, గోనెమడతల కనకరాజు,కర్రీ సీతారామిరెడ్డి అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న ముత్యాల పోసి కుమార్ కు చిరు సత్కారం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇటీవల హెూప్ టి యూనివర్సిటీ న్యూఢిల్లీ వారిచే గౌరవ డాక్టరేట్ అందుకున్న ముత్యాల పోసి కుమార్ నూ అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈరోజు తన స్వగృహంలో కలిసిన సందర్భంలో ముత్యాల పోసి కుమార్ కు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పోసి కుమార్ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేకమంది దివ్యాంగులకు వృద్ధులకు నిత్య అన్నదానం చేస్తున్నారని అలాగే ఎక్కడ ఏ దివ్యాంగుడికి ఇబ్బంది వచ్చినా తన వంతు సహాయం అందజేసే సమాజ సేవకుడు స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ముద్దల అను,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి ఆదిరెడ్డి.అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత యోగా తరగతులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదం తో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికీ యోగా, ధ్యానం సాధన చేయాలని యోగా గురువు తీడా రాము అన్నారు. ఆదివారం స్థానిక సాయినగర్ ఫ్లోరా పార్కు నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని ఉచిత యోగా శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా యోగా గురువు తీడా రాము మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కొరకు జీవన శైలిలో యోగా, ధ్యానం,సరైన ఆహారపుఅలవాట్లు అలవాటు చేసుకోవాలని,ఈ శిబిరం ఈనెల ఏడవ తేదీ నుండి పద్దెనిమిదోవ తేదీ వరకూ ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొంగల మోహనరావు, పార్కు వాకర్స్ పాల్గొన్నారు. వివరాలకై 9866616222 ను సంప్రదించాలని కోరారు.

# మెగా ఉచిత మెడికల్ క్యాంప్

**- రోగులకు ఉచిత పరీక్షలు,మందులు పంపిణీ**





**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక:**
గుడ్ హెల్త్ క్లినిక్ డా. సన్ని ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గుడ్ హెల్త్ సెంటర్ 47 వ సచివాలయం ఎదురుగా కొండ స్ట్రీట్ ఆల్కాట్ గార్డెన్స్ నందు ఉచిత మెడికల్ క్యాంప్ ను రాజమండ్రి ప్రముఖ వైద్యులు డా. రాజశేఖర్ రెడ్డి రావూరి, డా. చీకట్ల హారతి,డా.పవన్ కిషోర్ పోతుల వీరిచే మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ముందుగా క్యాంప్ కి విచ్చేసిన వైద్యులు గాంధీ కి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం క్యాంప్ కి విచ్చేసిన డాక్టర్స్ రోగులు వారికి వచ్చే వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలలో అవగాహన కల్పించడానికి వారు బాధ్యతగా తగు సూచనలు, సలహాలు అందించారు. ఎండాకాలం సమీపించడంతో వడదెబ్బ తగలకుండా వారి నిత్య కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహించుకోవాలో అవగాహన కలిపించడం జరిగింది. అనంతరం మన వద్దకు విచ్చేసిన డాక్టర్స్ చే మన పేషెంట్స్ కి శ్రీ సాయిరామా హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన డాక్టర్స్ బృందం చే ఉచిత ఔట్ పేషెంట్ సేవలు రక్త పరీక్షలు,ఉచిత మందులతో హాస్పిటల్ స్టాఫ్ సహకారంతో దాదాపు 150 మంది పేషెంట్స్ కి ఉచితంగా అన్ని రకముల పరీక్షలు చేసి, మందులు అందించిన ఘనత శ్రీ సాయిరామా హాస్పిటల్ బృందానికి మాత్రమే అని అటువంటి సందేహం లేదు.క్యాంప్ అనంతరం గుడ్ హెల్త్ క్లినిక్ అధినేత డా. సన్ని సాయిరామా హాస్పిటల్ అధినేత అయిన డా. రావూరి రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# రేపు కరప పరిధిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రం కరప సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నేపథ్యంలో బుధవారం పలు గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందని ఆ శాఖ కాకినాడ డివిజన్ ఈఈ జి ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరప, పేపకాయల పాలెం, వలస పాకల, వేముల వాడ, వాకాడ, పెద కొత్తూరు, కొరిపల్లి, జెడ్. భావారం, గొడ్డటి పాలెం, అరట్లకట్ట, పెనుగుదురు గ్రామాల్లోవిద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

## కొత్తపేట నియోజకవర్గ వాసుల ఆత్మీయ కలయిక



**కొత్తపేట ఏప్రియల్ 8. విశ్వం వాయిస్ న్యూస్.**
వివిధ వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాల రీత్యా హైదరాబాద్ నగరంలో నివాసం ఉంటున్న కొత్తపేట నియోజకవర్గ వాసుల ఆత్మీయ కలయికలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి అక్కడ వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంతటి ప్రేమానురాగాలు చూపించిన హైదరాబాద్ లో నివాసం ఉంటున్న నియోజకవర్గ ప్రజలందరికీ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

## ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్, 8. విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రపంచ శాంతి కోరుతూ రావులపాలెం ఆర్కే హొటల్స్ సౌజన్యంతో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ర్యాలి పరిసర ప్రాంత ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సంఘ రాష్ట్ర నాయకులు షేక్ వలియా సాహెబ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుని ఇస్తున్నటువంటి శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు నేటి సమాజంలో పలువురికి ఆదర్శమని,విదేశాలలో వైద్య వృత్తిలో మంచి అవకాశాలు వచ్చినా అక్కడ స్థిరపడకుండా స్వదేశంపై ఉండే అభిమానంతో తన తండ్రి మొదలుపెట్టిన సమాజ హిత కార్యక్రమాలను కొనసాగిస్తున్న లండన్ డాక్టర్ మోహిత్ కృష్ణ అభినందనీయుడని అన్నాడు.ఈ కార్యక్రమంలో వలియా, ఆదం బాబ్జి, ఇస్మాయిల్, బాబాజీ, గౌస్, మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్ అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, రిషిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామాలు చేసే ముందు వాలంటీర్లు ఆలోచించుకోవాలి



**కొత్తపేట ఏప్రియల్ 8. విశ్వం వాయిస్ న్యూస్.** లోటును భర్తీ చేసుకోవడం కోసమే వాలంటీర్లుపై ఒత్తిళు తెచ్చి రాజీనామాలు చేయిస్తున్నారు. వాలంటీర్లు వైసీపీ నేతలు మాయ మాటలు నమ్మి రాజీనామాలు చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు నిష్పక్షపాక్షితంగా ప్రజలందరికీ ఒకే రీతిని సేవలందించాల్సి ఉంది అందులో భాగంగా పార్టీలు కతీతంగా వారు కొనసాగాలి కానీ వైసీపీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థను వైసిపి పార్టీ స్వప్రయోజనాలు కోసమే ఎక్కువగా వినియోగించుకుంది
బూత్ స్థాయిలో ఓటరును ప్రలోభపెట్టడానికి, ఒత్తిళ్లకు గురిచేయడానికి వారిని ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని ఆ పార్టీ మొదటి నుంచి ఆలోచన చేస్తుంది బూత్ స్థాయిలో పోలింగ్ ఏజెంట్లు లేని దుస్థితిలో వైసిపి పార్టీ ఉంది. ఎన్నికల ఏజెంట్ కోసమే వలంటీర్లును తప్పుదోవ పట్టిస్తోంది.వలంటీర్లు రాజీనామా చేసి పార్టీకి పనిచేయాలని కోరుతోంది. చిరు ఉద్యోగం ,చాలీచాలని వేతనంతో ఐదేళ్ల పనిచేసిన వలంటీర్లు వైసీపీ నేతలు మాయమాటలకు మోసపోతున్నారు రాజీనామాలు చేసే ముందు వాలంటీర్లు ఆలోచించుకోవాలి. వలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందని మా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు స్పష్టంగా చెప్పారు. వ్యవస్థను మెరుగుపరిచి మరింత గౌరవ వేతనంతో వాలంటీర్లను తీర్చిదిద్దుతామన్నారు. వలంటీర్లు వైసీపీ నేతలు మాయమాటలుకు లొంగక రాజీనామాలకు దూరంగా ఉండాలని కోరుతున్నాము అని ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తెలియజేశారు.

## అక్షయ సేవలు



**విశ్వం వాయిస్ రావులపాలెం:** స్థానిక రావులపాలెం గ్రామం ఇందిరా కాలనీకి చెందిన తాతపూడి ఆనంద్ రావు గారు ప్రమాదవశాస్తూ పడిపోవడం జరిగింది ఇతనకు తొడ ఎముకు విరిగిపోవడం జరిగింది ఆపరేషన్ జరిగింది ఆరు నెలలు బెడ్ రెస్ట్ తీసుకోమన్నారు ఈయన ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడం వలన అక్షయ సేవా సంస్థను సహాయం కోరారు అక్షయ సేవా సంస్థ నుంచి 10000,, రూపాయలు సంస్థ సభ్యులు చేతులు మీదుగా ఆయన ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేయడం జరిగినది.

## ఘనంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు బుల్లియ్య జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ**



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య జన్మదిన వేడుకలు పుల్లేటికుర్రు గ్రామంలో ఆయన స్వగృహం వద్ద టీడీపీ, జనసేన ,బీజేపీ , నాయకులు నందమూరి అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నం బాల విజయరావు , పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ హజరై బుల్లియ్య చేత కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వక్కలంక బుల్లయ్య చేస్తున్న సామాజిక కార్యక్రమాలను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా పులేటికురు సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగి, అనేకమందికి స్ఫూర్తిదాతగా , ఆదర్శవంతుడిగా, అందరివాడుగా , పేదల పెన్నిధిగా బుల్లియ్య గొప్ప నాయకుడని అన్నారు. చిన్నం బాల విజయరావు మాట్లాడుతూ తనకు ఆరోగ్యం సహకరించకపోయినా తెలుగుదేశం పార్టీలో చురుకైన పాత్ర వహిస్తున్నటువంటి బుల్లియ్యను ప్రత్యేకంగా అభినందించారు. పుల్లేటికుర్రు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు ఎన్నికలలో తనదైన శైలిలో , చురుకైన పాత్ర వహించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఇప్పటివరకు కూడా ఏ పార్టీలోనూ చేరకుండా నీతి నిజాయితీతో ఉన్నారని అన్నారు . సమాజ సేవకుడిగా , సంఘంలో సమాజంలో వక్కలంక బుల్లియ్య పేదలకు సహాయం చేస్తూ అనేకమైన కార్యక్రమాల్లో ముందుంటున్నారని అన్నారు. ఒక్కలంక బుల్లియ జన్మదినం పురస్కరించుకుని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. బుల్లియ అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. బాణాసంచ కాల్చి అభిమానాన్ని చాటుకున్నారు. పేదలకు వస్త్ర బహుకరణ చేశారు. ప్రజానం ఫూలు బుల్లియ్య ను ఘనంగా సన్మానించారు. ఈపుట్టిన రోజు వేడుకల్లో మండల టీడీపీ అధ్యక్షులు దంతులూరి శ్రీను రాజు, జనసేన నాయకులు ఆరిగెల సూరిబాబు, వాసంశెట్టి కుమార్, మాజీ ఎంపీపీ గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఎంబీసీ సంచార జాతుల కన్వీనర్ పెంద్ర రమేష్, రాష్ట్ర ఎంబీసీ సంచార జాతుల డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య ,దళిత నాయకులు మాజీ సర్పంచ్ నూకపెయ్యి చిన్న, ఉప సర్పంచ్ గ్రామ శాఖ జనసేన అధ్యక్షులు వీర రవి వీవర్స్ నాయకులు లక్కింశెట్టి భాస్కరరావు, కత్తుల యేసు, కొల్లి బాలరాజు, మందా రాజేష్ , చిక్కం యేసు, గెల్లా అశోక్ , నాగవరపు అన్నవరం, మోకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యాన టీడిపి నుంచి వైసిపిలో భారీగా చేరికలు

- మంచిచేసే 'జగనన్న'ను గెలిపించుకుందాం - మంత్రి వేణు



**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ దినపత్రిక:**
పేదలకు మంచిచేసే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార సౌర సంబంధాల, సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేనుగోపాల కృష్ణ పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట వరలక్ష్మి కాలనీలో వైసిపి సీనియర్ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మళ్ళా నూకరాజు సారధ్యంలో 500 మంది ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి వేణు పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన మూర్తి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి వేణు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సమానంగా మంచి చేసిన జగనన్నను ప్రజలు ఎప్పటికీ మరచిపోరని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలుపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంచి చేసిన జగనన్న ప్రభుత్వానికి కోట్ల మంది ప్రజలు ఆశీస్సులు ఉన్నాయన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ వంటి పథకాన్ని అమలు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకువెళుతున్న జగన్ మోహన్ రెడ్డికి, తమ కొడుకుని ముఖ్యమంత్రిని చేసుకోవాలనుకొనే చంద్రబాబు లాంటి అత్యాశపరుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలంతా జగన్ వైపు నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల యుద్ధంలో పేదల పక్షాన జగన్ ఉంటే, ఆవతలి పక్కన పచ్చ మీడియా, దత్తపుత్రుడు, బీజేపీ ఉన్నాయన్నారు. ఎవరు ఎన్ని జెండాలతో వచ్చినా ఈ ఎన్నికల్లో అంతిమ తీర్పు ప్రజలు వైకాపా పక్షాన్నే ఇస్తారన్నారు. చెప్పిన మాటను, ఇచ్చిన హామీని తు.చ తప్పకుండా నెరవేర్చే జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత పేద వర్గాలందరిపైనా ఉందన్నారు. టిడిపి చేసిన కుట్రలు వల్ల వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు దూరమై పింఛన్లు అందుకోవడానికి వృద్ధులు, వికలాంగులు ఎంతగా ఇబ్బంది పడ్డారో చూశామని, అలాంటి రోజులు రాకూడదంటే ప్రజలంతా అప్రమత్తమై జగన్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారు సైనికుల్లా పని చేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చెల్లుబోయిన సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే చెల్లుబోయిన వేణు పోటీ చేయడం ఇక్కడ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. వేణును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పసలపూడి శ్రీను, బొప్పన సుబ్బారావు, రాఘవరెడ్డి, మార్గాని చంటిబాబు మేడి త్రిమూర్తులు, చీరా రాజు, సిరిసపల్లి శంకరరావు, ఇబ్రహీం భాషా, పెద్ద కాపు, కడలి రాంబాబు, నరసింహారావు, పిల్లా లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం మండలంలో గ్రామ గ్రామాన జోరుగా సాగిన సిపిఐ ప్రచారం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని చీపురుపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల ఇంటింటికి ప్రచారం జోరుగా సాగింది. గ్రామ ప్రజలను కలుసుకొని వారికున్న సమస్యలను తెలుసుకుని ప్రచారం కొనసాగిస్తున్నారు. అర్హత ఉన్నా జగనన్న కాలనీలు మాకు ఇవ్వలేదు అని కొంతమంది పలివెలదృష్టికి తీసుకొచ్చారు. 120 మందికి జగనన్న కాలనీలు వచ్చాయని అన్నారు కానీ 60 మందికి సెలెక్ట్ అయ్యాయి అన్నారు. చివరకు పదిమంది మాత్రమే ఇచ్చారని పలివేలకు తమ బాధను తెలియజేశారు.
ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ మరియు తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి రాజానగరం నియోజకవర్గ స్వసంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబు మాట్లాడుతూ ఏ గ్రామంలోని లేనివిధంగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ప్రచారంలో పాల్గొ%శీ%ట్టున్నారని, నూటికి నూరు శాతం మీకు మద్దతు తెలుపుతున్నామని అనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా చీపురుపల్లి గ్రామ ప్రజలను ప్రభుత్వం ఎంతగానో మోసం చేసిందని ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు జగనన్న కాలనీలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ప్రతి కుటుంబము లబ్ది పొందింది అని చెప్తున్న ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడంలో ముందంజలో ఉంది అని ఈ గ్రామంలో 120 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీలు ఇస్తున్నామని ప్రచారం చేసి తరువాత 60 మందికి మాత్రమే వచ్చాయని చివరికి పదిమందికి ఇచ్చి పబ్బం కడుపుకున్నారని అన్నారు. ఇదే విధంగా రాష్ట్రం మొత్తం ప్రజలను మోసం చేయడం జరిగిందని ప్రతి గ్రామాలలో పరిస్థితి ఇంతేనని లక్షల్లో చెప్పడం తప్ప లబ్ది పొందిన వారు ఎవరూ లేరని ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి ఉందని ఆయన అన్నారు . ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించినట్లయితే ప్రతి గ్రామంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా లబ్ది పొందే విధంగా పథకాలు అందంచటం, వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ప్రతినెల పెన్షన్ 5000 రూపాయలు
రోడ్లు డ్రైనేజీలు వ్యవస్థ మెరుగుపరిచేలా చేయడం వ్యవసాయ కూలీల రైతులకు కౌలు రైతులు రైతు భరోసా కల్పించడం ఇంకెన్నో అభివృద్ధి పథకాలను నియోజవర్గంలో ఉన్న ప్రజలకు అందిస్తామని పలివెల వీరబాబు అన్నారు.

## గిడ్డి సత్యనారాయణ గెలుపు వెనుకబడిన వర్గాల గెలుపే: బిసీ నాయకులు



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**
పి. గన్నవరం నియోజకవర్గ జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీల కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గెలుపు వెనుకబడిన వర్గాల గెలుపేఅని తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన బీసీ నాయకులు అన్నారు. ఈ మేరకు పి.గన్నవరం మండలంలోని కే.ఏనుగుపల్లి గ్రామంలో నిర్వహించిన జయహో బీసీ సదస్సుకు కూటమి పార్టీల బిసీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా కూటమి నుండి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న గంటి హరీష్ మాధుర్ కు సైకిల్ గుర్తుపై, పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున పోటీ చేస్తున్న గిడ్డి సత్యనారాయణకు గాజు గ్లాస్ గుర్తుపై బీసీలందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. పి. గన్నవరం నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ రాజకీయ పార్టీ రాష్ట్రంలో అధికారాన్ని పొందడం సాంప్రదాయంగా వస్తుందని కావున కూటమి అభ్యర్థి అయిన గిడ్డి సత్యనారాయణ గెలుపుకు బీసీ వర్గాల ప్రజలందరూ అండగా నిలవాలనిలి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పి. గన్నవరం నియోజకవర్గ సహ సమన్వయకర్త నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, అమలాపురం పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, నాయకులు సంసాని పెద్దిరాజు, వాసంశెట్టి కుమార్, చినబాబు, పెచ్చెట్టి ఈశ్వర్, శేరు శ్రీను, మట్టపర్తి మణికంఠ, శేరు త్రిమూర్తులు, యాండ్రా శ్రీను, కుంపట్ల నాయుడు, చీకట్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో అన్యాక్రాంతమైన గ్రామకంఠం

**నాలుగు ఇళ్ల స్థలాలను అధికారులు తిరిగి అప్పగించాలని కోరిన దళితులు**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం



మండలం రామచంద్రపురం గ్రామంలో దళితవాడ నందు నాలుగు ఇళ్ల స్థలాలు కబ్జాకు గురయ్యాయని, ఆ నాలుగు ఇళ్ల స్థలాలను 40 సంవత్సరాల క్రితం మా పెద్దలు మాకు అప్పగించడం జరిగిందని, మండల సర్వేయర్, మండల రెవెన్యూ అధికారులు,జిల్లా అధికారులు తక్షణమే స్పందించి కబ్జాకు గురైన నాలుగు ఇళ్ల స్థలాలను తిరిగి మాకు అందజేయాలని విలేకరుల ఎదుట ఆవేదన చెందారు. ఈ సందర్భంగా రామచంద్రపురం గ్రామ దళిత నాయకులు మాట్లాడుతూ మా గ్రామంలో మా నివాసాలు చిన్నచిన్నగా ఉండటం వలన మాకు ఎటువంటి ఆటస్థలం,కమ్యూనిటీ హాల్, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎటువంటి స్థలం లేదని గతంలో మా పెద్దలు మాకు అప్పగించిన నాలుగు స్థలాలు అన్యాక్రాంతానికి గురయ్యాయని కొందరు అధికారులకు,నాయకులకు తెలియజేసినా మా సమస్యలపై అంతంతమాత్రంగానే స్పందిస్తున్నారని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,మండల అధికారులు స్పందించి మా దళితవాడ నందు ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. సంబంధిత అధికారులు మా సమస్యలపై స్పందించకపోతే మా సమస్యలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల దృష్టిలో పెట్టి మాకు న్యాయం జరిగేంతవరకు మండల కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల ముందు తగిన నిరసన దీక్షలు చేయడానికి వెనుకాడబోమని అన్నారు. మాకు ఏళ్ల తరబడి వివక్షత ఎదురవుతూనే ఉందని మా గ్రామం నందు ఏ నాయకుడు దళితులకు తగిన న్యాయం చేయటం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా సర్వేయర్ అధికారి స్పందించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మందపల్లి పోసియ్య,జొన్నకూటి శ్రీనివాసరావు,గెడ్డం రాజేష్,జొన్నకూటి నాగేంద్ర,ఊందుర్తి బాపిరాజు,మోర్త పండు,కోడి పౌలు, మందపల్లి శ్యామ్,మల్లిపూడి రాజు,జొన్నకూటి నరేష్, మందపల్లి కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మతసామ్రాస్యానికి ప్రతీక ఇఫ్తార్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
టిడిపి . జనసేన . బిజెపి.ఉమ్మడి అభ్యర్థి అయిత బత్తుల ఆనందరావు. సోమవారం జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మీరాన్ షరీఫ్ ఆధ్వర్యంలో స్థానిక ముల్లా ముస్తఫా మసీదు నందు ఇఫ్తార్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు పాల్గొన్నారు హిందూ ముస్లింల సోదర భావాల ప్రతీకగా ఇఫ్తార్ నిలుస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఎండి అజ్జమ్ కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి బషీర్. టిడిపి సీనియర్ నాయకులు మహమ్మద్ కాజా షరీఫ్ మొహమ్మద్ మహబూబ్ షరీఫ్ ఎండి మున్వర్. షఫీ కరిముల్లా బాబా. తెలుగు యువత నాయకులు చెరుకూరి సాయిరాం సర్కిల్ రాజా అబ్బాస్ .పాల్గొన్నారు



## జోరుగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఎన్నికల ప్రచారం



**పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్**
ఈ గన్నవరం మండలంలోని పి గన్నవరం పంచాయతీ ఒకటి వార్డు నుండి పి గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగో పాలరావు ఇంటింటికి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది అడుగ డుగునా మహిళలు హారతులు ఇస్తూ ఆయనకు స్వాగతం పలికారు వైఎస్ఆర్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు రాబోయే రోజుల్లో మళ్ళీ వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించి నన్ను నియోజ వర్గం ఎమ్మె ల్యేగా జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని ఆయన కోరారు ఆయన పిగన్నవరం మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు పి గన్నవరం ఎంపిటిసి 1 దాసరి మౌనిక మంతెన రవిరాజు అడ్డగల వెంకట సాయి రామ్ కొక్కిరి రవికుమార్ నాగ బత్తుల యువరాజు జల్లిపండు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి ఎంపిటీసీలు సర్పంచులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వెంకట్ పాలమూరికి ఘన సన్మానం



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**
డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో కోనసీమ రచయితల సంఘం మరియు జిల్లా రచయితల సంఘం సంయుక్త అధ్వర్యంలో ఉగాది 132 వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం జరిగినది. ఐఎస్ ఓ గుర్తింపు పొందిన ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సహజకవి వెంకట్ పాలమూరి ఘనంగా సన్మానించి కిరీటం, శాలువ, పూలమాలలు, మెమెంటో, ప్రశంసా పత్రంలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమం లో దేశంలోని ఎందరో కవులు రచయితలు కళాకారులు పాల్గొన్నారు. తన కవితలతో ప్రజలను చైతన్యం చేస్తున్న వెంకట్ పాలమూరిని పలువురు ప్రజా సంఘాలు ప్రత్యేకంగా అభినందించారు.

## సీతానగరం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :**తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక గ్రామంలోసుందరపల్లి రమణమ్మ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను, సీతానగరం గ్రామంలో దొమ్మేటి కుమార్ గుండెపోటుతో హఠాన్మరణం చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను, జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ కోఆర్డినేటర్ నా సేన కోసం మా వంతు ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు. రాపాక గ్రామంలో సుందరపల్లి రావణమ్మ గారు ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు..

## అవసరార్థులకు అదుకొనేందుకు స్వర్ణాంధ్ర ఎప్పుడు ముందు ఉంటాం



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

సమాజంలో అవసరార్థులను ఆదుకునేందుకు స్వర్ణాంధ్ర ఎప్పుడు ముందుంటుందని వైయస్సార్ జక్కంపూడి బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ ఎంఆర్కే పట్నాయక్ అన్నారు .ఆదివారం ఉదయం స్థానిక వీఎల్ పురంలో రైతు బజారు వద్ద వ్యాపారం చేస్తున్న వారికి ఎండా వానల నుంచి రక్షణ కొరకు గొడుగులు అందించే కార్యక్రమానికి పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యి చిరు వ్యాపారులను ఆదుకుంటున్న స్వర్ణాంధ్ర రాంబాబు సేవలను అభినందించారు. సమాజంలో ఎక్కడ సేవలు అవసరమైన స్వర్ణాంధ్ర తక్షణమే వారికి సేవలు అందించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ సమాజ అవసరాలను కొనుగోలుదారు ఇంటి గుమ్మం వద్ద అందించే వీధి వ్యాపారులను ఆదుకోవడం అందరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు పూర్వపు ఉభయగోదావరి జిల్లాలోని అన్ని ప్రధాన పట్టణాలలో మండలాలలో స్వర్ణాంధ్ర గొడుగులు పంపిణీ గత పది సంవత్సరాలలో చేస్తూ వస్తుందన్నారు గొడుగులు అవసరమైన సిరి వ్యాపారులు ఆధార్ కార్డు రెండు ఫోటోలు తో స్వయంగా స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం లాలాచెరువును సంప్రదించాలని రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో పిడింగొయ్యి కిరణ్, శ్రీనివాస్ స్వర్ణాంధ్ర కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించిన దేశీయ వైద్య సంఘం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక విక్రమహాలులో దేశీయ వైద్య సంఘం ఆధ్వర్యాన ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ అధ్యక్షులు సచ్చిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి ఆకాశం గౌరీష్ బాబు సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'నా ఆరోగ్యం - నా హక్కు' నినాదం గురించి వివరించారు. ప్రస్తుతం అంటువ్యాధుల కంటే జీవనశైలి వ్యాధులు ఆందోళన కలిగిస్తున్నాయని, పౌరుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. అనవసర వత్తిడికి గురవుతూ మానసిక అనారోగ్యానికి గురవుతున్నారని, తద్వారా మధుమేహం, రక్తపోటు, కాన్సరు వంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. వీటిని అధిగమించేందుకు వ్యాయామం, యోగా వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లొల్ల రామచంద్రరావు (రాంజీ), జి బుల్లియ్య, నామాల శ్రీనివాసరావు, పి వసంత కుమారి, కలిశెట్టి సత్యనారాయణ, ఎస్డీ విపి లక్ష్మి, కె జోగిరాజు, కె వి ఎస్ ఎన్ మూర్తి, బి బాలశ్రీనివాస్, రెడ్డి చంద్రశేఖర్, శెట్టి సత్యనారాయణ, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆరోగ్య అవగాహన కల్పించారు. కోశాధికారి శెట్టి సత్యనారాయణ, డి గౌరీ శంకరరావు, మావుళ్ళ స్వామి, సిరి శ్రీనివాసరావు, జి వెంకటేశ్వరరావు, జి హనుమంతరావు, బాలరాజు, పి వెంకట హనుమంతరావు, జె తారక శ్రీనివాస్, జనార్ధన రెడ్డి, రామారావు, యర్రా సూర్యనారాయణ, జి ఎస్ ఎస్ ఆర్ కె రవికుమార్, పాల్గొన్నారు.

## నయవంచకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి



**అమలాపురం విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కొద్ది రోజులకే ఓటేసి గెలిపించిన రాజోలు నియోజకవర్గ ప్రజల నిర్ణయాన్ని అవమానించిన వ్యక్తికి ఓటు తోనే తగిన బుద్ధి చెప్పాలని ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా తలొగ్గకుండా పని చేసే వ్యక్తికే ఓటు వేయాలని కోరారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది కర, శృంగవరపాడు, వీవీ మెర్కలో ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఎన్నికల్లో రాజోలు ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి.. తన స్వార్థానికి, నియోజకవర్గ ఓటర్లను బలి చేయడం సరి కాదని విమర్శించారు. నిజాయితీగా ప్రజల కోసం పని చేసే వ్యక్తి.. దేవ వరప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విన్నవించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, 6 గ్యారంటీల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

## మోడీకి ఓటు వేస్తే వంట గ్యాస్ సిలెండర్ ధర 2000/- అవ్వటం ఖాయం.

**- ఓఎన్జిసి ని ప్రైవేట్ శక్తులకు దారా దత్తం చేయడానికి నరేంద్రమోడీ కుట్ర - రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ మేడా శ్రీనివాస్ ఆరోపణ**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**

మోడీ కూటమి ఓటమి తోనే బ్యాంక్ డిపాజిట్లకు భద్రత వుంటుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గుర్తు చేసారు.

ప్రైవేట్ ,కార్పొరేట్ విదేశీ శక్తులతో మోడీ చేతులు కలిపి భారతదేశ సంపదను,విలువైన వనరులను దోపిడీకి మార్గం చేస్తున్నారని,ఆర్థిక నేరగాళ్లకు మోడీ పాలనలో స్వర్గ సీమగా మారిందని,సామాన్య, మధ్య తరగతి ప్రజలను బిక్షగాళ్లుగా మారుస్తున్నారని ,కే జీ బేసిన్ లో గల సుమారు 75 లక్షల కోట్లు విలువ చేసే గ్యాస్,క్రూ డాయిల్ నిక్షేపాలను విదేశీ,స్వదేశీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా దారి మళ్ళించే విధంగా ఇప్పటికే మోడీ సర్కార్ అధికార దుర్వినియోగ పోకడలతో రాచ మార్గం చేసిందని , ఇప్పటికే కే జీ బేసిన్ నుండి ఒక లక్షా ఏభై వేల కోట్లు అధికార, అనధికారికంగా దోచుకుపోయారని ,12 ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు ఆంధ్రప్రదేశ్ వాటగా సుమారు 70 వేల కోట్లు కేంద్రం నుండి రావలసి వుందని , కేంద్రం నుండి ఆంధ్ర రాష్ట్రానికి బకాయి ఉన్నటు వంటి వేల కొట్ల బకాయిని నీలాదీయలేని అసమర్థులు, దద్దమ్మలు,బలహీనులు మన రాష్ట్రం నుండి పార్లమెంట్ లో ప్రాతినిత్యం వహించటం ఆంధ్రుల దురదృష్టం అని ఆయన అన్నారు.

మరోసారి పొరపాటున మోడీ అధికారం లోకి వస్తే వంట గ్యాస్ సిలెండర్ ధర 2000/-గా పెరిగి పోతుందని ,నిబంధనలకు విరుద్ధంగా కే జీ బేసిన్ అక్రమ త్రవ్వకాల కారణంగా తూర్పు ,పశ్చిమ,కృష్ణా జిల్లాల్లో బారి భూకంపాలు సంబవించే ప్రమాదాలు వున్నాయని , భూ తాపం పెరిగి పోయి ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని , మనిషి జీవనమే కష్టంగా మారే ప్రమాదం వుందని,అక్రమంగా బారి త్రవ్వకాల జరుపుతున్న కారణంగా వాతావరణంలో బారి మార్పులు సంబవిస్తున్నాయని,నది జలాలు , సముద్ర జలాలు విష ద్రావంగా మారుతున్నాయని,త్రాగునీరు ప్రమాద కర రసాయినికంగా మారి ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని,గాలి సైతం కలుషితంగా మారి ఊపిరి తిత్తుల సమస్యలు సంబవిస్తున్నాయని,ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుండి రావలసినదిగా వితరణ కాదని , ఆంధ్ర 12 ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు మా రాష్ట్రానికి చట్ట బద్ధంగా బకాయి ఉన్నటువంటి సుమారు 70 వేల కోట్లు హక్కు ను తక్షణమే విడుదల చేయాలని , విభజన హామీలను , ప్రత్యేక తరగతి హోదాను ప్రకటించక పోతే మోడీ చరిత్ర హీనుడుగా మిగిలి పోవటం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

ఈ దఫా ఆంధ్రుల ప్రతి ఓటు మోడీకి , మోడీకి ప్రత్యక్షముగాను ,పరోక్షంగా గాను సహకరిస్తున్న చంద్రబాబు కూటమికి,జగన్ పార్టీకి వ్యతిరేకంగా రాష్ట్ర అభిమానం గల మిగిలిన అభ్యర్థులకు అనుకూలంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ కాసా రాజు,డివి రమణమూర్తి, సిమ్మా దుర్గారావు,వర్ధనపు శరత్ కుమార్,వాడపల్లి జ్యోతిష్ , కారుమూరి యుగంధర్,సుంకర వెంకట భాస్కర రంగారావు,మెడిచర్ల శ్రీనివాసరావు, కారుమూరి శిరీష,మాసా అప్పాయమ్మ, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, లంక వీర వెంకట సత్యనారాయణ,ఆకుల మణికాంత్,బత్తెన శివన్నారాయణ , వల్లి శ్రీనివాసరావు,ఖండవల్లి శ్రీనివాసరావు, ఖండవల్లి వీర్రాజు, కందుల వరుణ్,కాలేపు రామకృష్ణ,అడపా దేవుడు పాల్గొన్నారు.

## ఉచిత విద్య,వైద్యం రైతు సంక్షేమం మా పార్టీ ధ్యేయం

**- నేషనలిస్టు జనశక్తి పార్టీ (ఎన్.జె.పి) 2024 ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల**

**- జిల్లా అధ్యక్షునిగా పట్నాల మురళీకృష్ణ నియామకం - రాష్ట్ర అధ్యక్షుడు కడియం సూరిబాబు వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను, హక్కులను కాలరాస్తున్న ఢిల్లీ పెద్దల దగ్గర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి, రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్న, వెన్నుముక లేని పాలక, ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పేలా 2024 సార్వాత్రిక ఎన్నికలలో రాష్ట్రంలోని అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను పోటీకి నిలబెడుతున్నట్లు నేషనలిస్టు జనశక్తి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కడియం సూరిబాబు తెలిపారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు పట్నాల మురళీకృష్ణకు నియామక పత్రం అందించారు. ఉత్సాహవంతుడు,అభ్యుదయ భావాలు కలిగిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కడియం సూరిబాబు, ఇతర నాయకులు పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ప్రజాశ్రేయస్సు తదితర కీలక అంశాలను దృష్టిలో ఉంచుకొని 18 అంశాలతో సువర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ధ్యేయంగా ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే 30 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు ఓట్ల కోసం అలవికాని ఉచిత హామీలను ఇస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిందని విమర్శించారు. అభివృద్ధి ప్రస్తావన లేకుండా సంక్షేమం మాటున సంక్షోభం సృష్టించి ప్రజల నెత్తిన భరించలేని రుణభారం మోపిందని ప్రతిపక్ష టీడీపీ కూడా ఉచిత హామీలను గుప్పిస్తోందని సూరిబాబు మండిపడ్డారు. తమ పార్టీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య,పేదలకు ఉచిత వైద్యం, రైతులు,రైతు కూలీలకు మేలు చేసేలా మ్యానిఫెస్టో రూపొందించినట్లు వివరించారు. అలాగే శ్రామిక వర్గ శ్రేయస్సు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, అమరావతి రాజధాని నిర్మాణం, ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు,తీరప్రాంత అభివృద్ధి, సరళీకృత పారిశ్రామిక విధానం, సంప్రదాయ చేతి వృత్తుల అభివృద్ధి,ఉపాధి కల్పన,ఉచితాల రద్దు,ఈవిఎంల రద్దు,గంజాయి, మద్య నిషేధం, సంక్షేమ నిధి ఏర్పాటు,స్వంత ఇంటికల సాకారం, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ పరిరక్షణ తమ మ్యానిఫెస్టోలో పొందుపరిచామని కడియం సూరిబాబు వివరించారు. తమపార్టీ యుపీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్,మణిపూర్ రాష్ట్రాల్లో ఉందని, రెండేళ్లుగా ఏపీలో పనిచేస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్నాల సాయికుమార్,అధికార ప్రతినిధి పి.శ్రీనివాసాచారి,అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కొమ్మోజు రమేష్, సభ్యులు చిట్టూరి సత్యనారాయణ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్, ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపిద్దాం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

పిఠాపురం శాసనసభ నియోజకవర్గం జనసేన, తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తైతున్న కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ లకు మద్దతుగా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికంగా ప్రచారం చేస్తున్నారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు నేతృత్వంలో 4 వ తేదీన ప్రారంభమైన ఈ ప్రచారం కాస్తా ఆదివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. ప్రతి ఇంటికీ వెళ్లి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకొంటే పిఠాపురం నియోజవర్గాన్ని ఎంత ఉన్నతంగా అభివృద్ధి చేసుకొవచ్చో ఓటర్లకు వివరించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు ఒకటి, ఉదయ్ భాస్కర్ కు మరొక ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి అత్యధిక ఓట్లతో గెలిపించమని కోరుతూ కర పత్రాలను పంపిణీ చేసారు. ప్రతీ ఓటరునీ వ్యక్తిగతంగా కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివబాబు, మొగిలి శ్రీను, శాఖ సురేష్, రావుల వీరభద్రరావు, వట్టూరి శ్రీను, కోలా రమణ, వెలుగుల సత్యనారాయణ, రావుల తాతారావు, మేడిబోయిన సత్యనారాయణ, పోలం త్రిమూర్తులు, సఖినాల రాంబాబు, చేశెట్టి భద్రం, జ్యోతుల గోపి, దడాల రాజు, మంతిన గణేష్, అయినవిల్లి శ్రీను, కాపారపు వెంకట రమణ, సాదనాల చంటిరాము, బండి బుజ్జి టఅప్పారావుఊ, మేడిబోయిన శ్రీను,కొప్పుల చక్రధర్, కొసిరెడ్డి ఆదినారాయణ, ఇంటి తమ్మారావు, సాదనాల స్వామి, యండపల్లి నరేష్, పసగడుల నాగు, తెప్పల బెన్నయ్య, విప్పర్తి శ్రీను, వడ్రే కాశీ, అయినవిల్లి పెద్ద బుజ్జి, సూర్యచంద్ర, మాణిక్యం రామకృష్ణ, కాకినాడ శివ, వట్టూరి సత్తిబాబు, వీరబాబు ఉయ్యూరు సత్తిబాబు, అయినవిల్లి అప్పారావు, అయినవిల్లి చిన్న రాజా, నేమాల కన్నయ్య, బెన్నయ్య తదితరుల పాల్గొన్నాని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది.

## వై. రామవరం మండలంలో ప్రాచీన శైవ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

యుగుర్రమంద,పూతిగుంట శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**బిక్కవోలు విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా వై. రామవరం మండలంలోని ప్రాచీన శైవ క్షేత్రాలైనా గుర్రమంద గ్రామంలో కాశీ విశ్వనాథ స్వామి ని, పూతిగుంట గ్రామంలోని ఊబలింగేశ్వర స్వామిని అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకుని బలభద్రపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ మేడపాటి ఆనంద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఆనంద్ రెడ్డి కోరిక మేరకు ఇక్కడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అప్పుడు తనకంత మంచి జరిగిందని ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించడం జరిగిందని రానున్న ఎన్నికలలో అనపర్తి నియోజకవర్గం మరలా ఎమ్మెల్యేగా గెలవాలని తన మిత్రుడు ఆనంద్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు మొక్కుకున్న మొక్కును చెల్లించడం జరిగిందని తెలియజేశారు ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మరల ఇక్కడకు వచ్చి స్వామివారి దర్శించుకుంటామని ఇంత మారుమూల వెనకబడిన ప్రాంతంలో కూడా ప్రాచీన శైవ క్షేత్రాలను ఇంత పరిశుభ్రంగా ఉంచి హిందూ పరిరక్షణకు కృషి చేస్తున్న ఆలయ కమిటీ వారికి మరియు ఆనంద రెడ్డిని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేడపాటి ఆనంద్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంతాల గ్రామ సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## టీడిపి గెలుపుతో రాష్ట్ర దిశ,దశ,ప్రజల భవిష్యత్తు మారనుంది

**- 9వవార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆదిరెడ్డి వాసు,హితేష్ చెంచురామ్**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక,**

స్థానిక 9వ డివిజన్లో ఆదివారం సాయం త్రం రాజ మహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాజ మండ్రి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి కుమారుడు హితేష్ చెంచు రామ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ చండిప్రియ వార్డ్ ప్రెసిడెంట్ శివకుమార్ (చౌదరి) ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆ ప్రాంతంలోని ఇంటింటికీ వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమం పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికార దాహంతో రాజమండ్రిని ఎలా దోచుకున్నారో ప్రజలకు వివరించారు. ప్రజాధనం పూర్తి దుర్వినియోగం అయ్యిందని వివరించారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృత్తం కాకుండా ఉండాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఉన్న తనకు, ఎంపీ అభ్యర్థిగా ఉన్న దగ్గుబాటి పురంధేశ్వరికీ ఓట్లు వేసి కూటమి విజయానికి సహకరించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర దిశ, దశ, ప్రజల భవిష్యత్తు మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర కమిటీ, స్థానిక టీడీపీ నాయకులు,స్థానిక యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లలు వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- పలు ఆరోగ్య సమస్యలపై జాగ్రత్తలు అవసరం**

**- బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యం లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో అవగాహన సదస్సు**



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ దినపత్రిక:**

స్థానిక రాజమహేంద్రవరం కొంతమూరు గ్రామంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేసవి కాలంలో ఉత్పన్నమయ్యే ఆరోగ్య సమస్యలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ప్రముఖ వైద్యులు డాక్టర్ సూరి రఘురాం ఎం.డి ఆయుర్వేదం వారు మాట్లాడుతూ వేసవికాలంలో అనేకమైన ఆరోగ్య సమస్యలు పిల్లలకు,పెద్దలకు,వృద్ధులకు ఉత్పన్నమవుతాయని తరచుగా ఈ కాలంలో వాంతులు విరోచనాలు మరియు డిహైడ్రేషన్ సమస్యలు వస్తాయని అంతేకాకుండా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న సమయంలో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, కావున ప్రతి ఒక్కరు తరచుగా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి పానీయాలను తీసుకోవడం ద్వారా ఈ సమస్యల నుండి చాలా వరకు బయటపడచ్చని అతి ముఖ్యముగా పిల్లలు ,వృద్ధులు పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి అనాధ పేద పిల్లలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలాపురం మేనేజర్ కాకర శ్యామ్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం కోలమూరి శిరీష ,వై ఆర్ జి ప్రతినిధులు సోమరాజు,పద్మ,భారతి, మరియు స్థానిక ప్రజలు సామాజిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## మన ఆరోగ్యం మన చేతుల్లోనే..ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో డా.హిప్నో పద్మా కమలాకర్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**

మన జీవితంలో ఆరోగ్యాన్నిపొందే మార్గం మన చేతుల్లోనే ఉంటుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్-ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వి. హేమ కుమారి, తణుకు సైకాలజిస్ట్ పి.రమేష్ కుమార్ అన్నారు . ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్- ఇండియా ఆధ్వర్యంలో కస్తూరీబా ఆశ్రమం లో అమ్మల ఆనందానికి పాటలు, కథలు, జోక్స్ పుస్తకాలు, అలాగే ఆరోగ్యానికి పోషకాహారం, పండ్లు , స్నాక్స్ అందజేశారు. ఆరోగ్య సేవలు, విద్య ,సమాచారం, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన హౌసింగ్, మంచి పని, పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛ పొందడం, ప్రతి ఒక్కరి హక్కని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిని చాంపియన్ చేయడానికి ఈ సంవత్సరం 'నా ఆరోగ్యం, నా హక్కు' అనే థీమ్ ఎంపిక అయిందన్నారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా, లక్షలాది మంది ఆరోగ్య హక్కుకు ముప్పు పెరిగి, సంఘర్షణలు జీవితాలను నాశనం చేస్తున్నాయని విచారం వ్యక్తంచేసారు. మన ఆరోగ్యానికి నవ్వు ఒక ఔషధం లాంటిదని, మీ కుటుంబం, స్నేహితులు, ప్రియమైన వారితో నవ్వుతూ మాట్లాడాలన్నారు. చిరునవ్వు ఆనందానికి, ఆరోగ్యానికి మంచిదన్నారు.

సినీ వాయిస్ CINEMA



# కుందనపు బొమ్మ..


తెలుగు ప్రేక్షకుల మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ ప్రణీతా సుభాష్%ా% ఇప్పుడు సోషల్ మీడియాలో క్రేజ్ పెంచుకుంటోంది. వరుసగా పోస్టులు పెడుతూ ఆకట్టుకుంటోంది. యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ ప్రణీతా సుభాష్ తెలుగు ఆడియెన్స్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. 'బావ' చిత్రంతో క్రేజ్ దక్కించుకున్న ప్రణీతా సుభాష్ నటిగా ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులోనే వరుసగా ఇక్కడ అవకాశాలు అందుకుంది. ప్రణీతా సుభాష్ కన్నడ బ్యూటీ అయినప్పటికీ ఇక్కడ తన నటన, సినిమాలతో మంచి ఫాలోయింగ్ దక్కించుకుంది. అభిమానులను కూడా సంపాదించుకుంది. ఇదిలా ఉంటే.. ప్రణీతా సుభాష్ వరుస ఫొటోషఉట్లతో నెట్టింట ఆకట్టుకుంటోంది.

ఎక్కువగా ఈ ముద్దుగుమ్మ ట్రెడిషనల్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. ఆమెను ప్రజలు కూడా ఎక్కువగా సంప్రదాయ లుక్ లోనే చూడాలని ఆశిస్తుంటారు. ఈ క్రమంలో ప్రణీతా కూడా పట్టువస్త్రాల్లో పద్ధతిగా మెరుస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా అలాగే మెరిసింది. పట్టుచీరలో బుట్టబొమ్మ వజ్రంలా మెరిసింది. చూడచక్కని బొమ్మలా అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా నిండుగా దర్శనమివ్వడం, ఆకర్షణీయమై న అభరణాలు ధరించడంతో ఫిదా అవుతున్నారు.



## శృతి చీర కడితే..

స్టార్ హీరోయిన్ శృతి హాసన్ వరుసగా చీరకట్టులో మెరిసి మెస్మరైజ్ చేస్తోంది అలాగే ఫిట్ గా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా తన డైట్ గురించి చెప్పింది. కమల్ హాసన్ కూతురు, టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ తెలుగు ఆడియెన్స్ లో మంచి క్రేజ్ దక్కించుకుంది. తన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేకుండా చేసుకుంది. టాలీవుడ్ స్టార్స్ సరసన నటించి మెప్పిస్తోంది. చివరిగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన 'సలార్'లో నటి ఆకట్టుకుంది. అంతకుముందుకు చిరుతో 'వాల్తేరు వీరయ్య', బాలయ్యతో 'వీరసింహారెడ్డి' సినిమాలు చేసి మెప్పించింది. సీనియర్ హీరోల సరసన కూ నటించి అలరించడం విశేషం. ఇదిలా ఉంటే.. శృతి హాసన్ సోషల్ మీడియా ఎంత యాక్టివ్ గా ఉంటుందో తెలిసిందే. ఎప్పటికప్పుడు క్రేజీగా నెట్టింట పో పెడుతూ ఆకట్టుకుంటూ వస్తోంది. మరోవైపు బ్యూటీఫుల్ గా ఫొటోషఉట్లు క చేస్తూ అదరగొడుతోంది. ప్రస్తుతం వరుసగా చీరకట్టులో మెరుస్తూ తన అభిమానులు, నెటిజన్లను కట్టిపడేస్తోంది. అయితే సంప్రదాయ దుస్తుల్లో మెరియడమే కాకుండా.. ఫిట్ గా కనిపించి అట్రాక్ట్ చేస్తోంది.




## డియర్‌ఎక్స్' నిత్యా

నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'డియర్‌ఎక్స్' చిత్రం నుండి ఫస్ట్ లుక్ విడుదలైంది. కోలీవుడ్ దర్శకురాలు కామిని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'బాస్క్ టైమ్ థియేటర్', 'పోస్టర్ మీడియా నెట్‌వర్క్' బ్యానర్‌లపై బిజిఎన్, ఆదిత్య అజరు సింగ్, రామ్కి సంయక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 8న నిత్యా మీనన్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రానుంది. వినరు రారు, నవదీప్, ప్రతీక్ బబ్బర్, దీపక్ పరంబోల్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

క్రీడా వాయిస్

# కోల్‌కతా వరుస విజయాలకు బ్రేక్..
# తొలిసారి ఓటమి రుచిచూపించిన చెన్నై

చెన్నై: ఐపీఎల్ 17వ సీజన్‌లో కోల్‌కతావరుస విజయాలకు బ్రేక్ పడింది. ఆ జట్టుకు చెన్నై తొలిసారి ఓటమి రుచిచూపించింది. నాలుగో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళుదామనుకున్న కోల్‌కతాను 7 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. తొలుత ఆ జట్టును 137 పరుగులకే కట్టడి చేసిన చెన్నై.. అనంతరం బ్యాటింగ్‌లో 2.2 ఓవర్లు మిగిలి ఉండగానే 3 వికెట్లు కోల్పోయి ఘన విజయం సాధించింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (67ని) అర్ధశతకం చేసి ఫామ్‌లోకి వచ్చాడు. డారిల్ మిచెల్ (25), శివమ్ దూబె(28) కీలక పరుగులు చేశారు. ఈ మ్యాచ్‌లో కోల్‌కతా బౌలర్లు ఏ మాత్రం ప్రభావం చూపించకలేకపోయారు.



**జడేజా రాకతో మారిపోయిన సీన్**

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా.. చెన్నై బౌలర్ల బీభత్సంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 137 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (34: 32 బంతుల్లో) టాప్ స్కోరర్. సునీల్ నరైన్ (27), రఘువంశీ (24) మినహా మిగతావారు దారుణ ప్రదర్శన చేశారు. చెన్నై బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే, జడేజా తలో 3 వికెట్లు తీయగా, ముస్తాఫిజుర్ 2, తీక్షణ ఒక వికెట్ తీశారు. నరైన్, రఘువంశీ దూకుడుగా ఆడటంతో కోల్‌కతా ఆరు ఓవర్లకు 56/1 స్కోరుతో పటిష్ట స్థితిలో నిలిచింది. జడేజా బంతి అందుకోవడంతో కోల్‌కతాకు కష్టాలు మొదలయ్యాయి. జడ్డూ తన స్పెల్‌లో తొలి బంతికే రఘువంశీని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. అదే ఓవర్‌లో నరైన్‌నూ ఔట్ చేశాడు. జడ్డూ తన తర్వాతి ఓవర్‌లో వెంకటేశ్ అయ్యర్ (3)ని పెవిలియన్‌కు పంపాడు. తర్వాత ఏ దశలోనే కోల్‌కతా కోలుకోలేకపోయింది. 34 బంతుల తర్వాత బౌండరీ నమోదైంది అంటే చెన్నై బౌలర్లు ఎంత కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారో అర్థం చేసుకోవచ్చు. 12 ఓవర్‌లో రమణ్‌దీప్ సింగ్ (13)ను తీక్షణ వెనక్కి పంపాడు. చెన్నై బౌలర్ల ధాటికి రింకు సింగ్ (9), రస్సెల్ (10) కూడా ధాటిగా ఆడలేకపోయారు. శ్రేయస్ అయ్యర్ ఒక్కడే ఓపికగా ఆడి ఇన్నింగ్స్ చివరి ఓవర్ (ముస్తాఫిజుర్)లో వెనుదిరిగాడు.


# విదిత్, హంపి ఓటమి




టొరంటో: క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో విదిత్ గుజరాతీ వరుసిగా రెండో ఓటమిని చవిచూశాడు. సోమవారం జరిగిన నాల్గోరౌండ్ పోటీలో విదిత్ రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ ఇయాన్ నెపోమ్నియాచి చేతిలో పరాజయాన్ని చవిచూశాడు. 44ఎత్తులపాటు సాగి ఈ సమయచంలో చివరి విదిత్ ఓటమిని అంగీకరించాడు. ఇక కోనేరు హంపి అరంగేట్రం ఆటగాడు సూర్గ్యుల్ సామిమోవా చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. అనుభవజ్ఞురాలైన హంపి 20ఏళ్ల నూర్గ్యుల్ చేతిలో ఓటమి నిరాశపరిచింది. ఇక ప్రజ్ఞానంద, విశాలి, గుకేశ్ ప్రత్యర్థులతో మ్యాచ్‌లను డ్రాగా ముగించారు. నాల్గోరౌండ్ ముగిసేసరికి జోంగీ టాంగ్(చైనా) 3పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# జకోవిచ్ మరో రికార్డు

### 36ఏళ్ల వయసులో టాప్‌ర్యాంక్‌లో నిలిచి ఫెదరర్ రికార్డు బ్రేక్



లాసన్నె: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య(ఎటిపి) విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో నొవాక్ జకోవిచ్ మరోసారి టాప్‌ర్యాంక్‌లో నిలిచి రికార్డు నెలకొల్పాడు. ఎటిపి సోమవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో సెర్బియాకు చెందిన 36ఏళ్ల నొవాక్ జకోవిచ్ మరోసారి అగ్రస్థానంలో నిలిచాడు. దీంతో అత్యధిక వయసులో టాప్ ర్యాంక్‌లోనిలిచి ఫెదరర్‌ను వెనక్కి నెట్టాడు. ఇక బెన్ షెల్టన్ క్లేకోర్ట్ టైటిల్‌ను చేజిక్కించుకొని 230 సంపాదించి తొలిసారి టాప్-15లో చోటు దక్కించుకున్నాడు. ప్రస్తుతం షెల్టన్ ఖాతాలో 2,490పాయింట్లు ఉన్నాయి. ఫైనల్లో షెల్టన్ 7-5, 4-6, 6-3తో డిఫెండింగ్ ఛాంపియన్ టియాఫోను చిత్తుచేశాడు. 2022లో షెల్టన్ 90వ ర్యాంక్‌లో ఉండగా.. రెండేళ్లలో అత్యుత్తమ ర్యాంక్ 14వ ర్యాంక్‌కు ఎగబాకడం విశేషం.

# సుమిత్ సంచలనం

### ప్రపంచ 38వ ర్యాంకర్‌పై విజయం

మోంటెకార్లో (మొనాకో): ఈ ఏడాది తన జోరు కొనసాగిస్తూ భారత టెన్నిస్ నంబర్‌వన్ సుమిత్ నగాల్ మరో గొప్ప విజయం సాధించాడు. ప్రతిష్టాత్మక మోంటెకార్లో మాస్టర్స్ సిరీస్-1000 టోర్నీలో రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లాడు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ 'డ్రా'లో అడుగు పెట్టిన ప్రపంచ 93వ ర్యాంకర్ సుమిత్ తొలి రౌండ్‌లో ప్రపంచ 38వ ర్యాంకర్ మాటియో అర్నాల్డిని బోల్తా కొట్టించాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో సుమిత్ 5-7, 6-2, 6-4తో అర్నాల్డిపై గెలిచి క్లే కోర్టు మాస్టర్స్ సిరీస్ టోర్నీల్లో రెండో రౌండ్‌కు చేరిన తొలి భారతీయ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. 2 గంటల 37 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సుమిత్ తొలి సెట్‌ను కోల్పోయినా ఆందోళన చెందలేదు. రెండో సెట్‌లో అద్భుతంగా ఆడి అర్నాల్డి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసి సెట్‌ను సొంతం చేసుకున్నాడు.

నిర్ణాయక మూడో సెట్‌లోనూ సుమిత్ తన దూకుడు కొనసాగించి మూడో గేమ్‌లో, ఏడో గేమ్‌లో అర్నాల్డి సర్వీస్‌లను బ్రేక్ చేసి తన సర్వీస్‌లను నిలబెట్టుకొని చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నాడు. రెండో రౌండ్‌లో ప్రపంచ ఏడో ర్యాంకర్ హోల్గర్ రూనె (డెన్మార్క్)తో సుమిత్ ఆడతాడు. రెండో రౌండ్‌లోకి ప్రవేశించడం ద్వారా సుమిత్ వచ్చే ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ 80వ స్థానానికి చేరుకోనున్నాడు. ఈ ఏడాది సుమిత్ ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ తొలి రౌండ్‌లో ప్రపంచ 27వ ర్యాంకర్ అలెగ్జాండర్ బుబ్లిక్ (కజకిస్తాన్)ను ఓడించి రెండో రౌండ్‌కు చేరగా... చెన్నై ఓపెన్ చాలెంజర్ టోర్నీలో విజేతగా నిలిచాడు. దుబాయ్ ఓపెన్ ఏటీపీ-500 టోర్నీ, ఇండియన్ వెల్స్



మాస్టర్స్-1000 టోర్నీ మెయిన్ 'డ్రా' తొలి రౌండ్‌లో ఓడిపోయాడు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com